http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఆదివారం 22 మార్చి 2026

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## సాగునీటి రంగానికి

# తగ్గిన బడ్జెట్



- ఆ జిల్లాల ప్రాజెక్టులకు నిధుల్లో ప్రాధాన్యం
- గతేడాదితో పోలిస్తే సాగునీటి రంగానికి స్వల్పంగా తగ్గిన బడ్జెట్
- ఉమ్మడి పాలమూరు, నల్గొండ జిల్లాల్లోని ప్రాజెక్టులకు నిధుల్లో ప్రాధాన్యం
- కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టుల రుణాల చెల్లింపులకు సింహభాగం నిధులు

హైదరాబాద్

నిరుటితో పోలిస్తే సాగునీటి రంగానికి బడ్జెట్ కేటాయింపులను రాష్ట్ర ప్రభుత్వం స్వల్పంగా తగ్గించింది. నిర్వహణా పద్దును తగ్గించిన సర్కార్, ప్రగతి పద్దును చాలా స్వల్పంగా పెంచింది. ఉమ్మడి పాలమూరు, నల్గొండ జిల్లాల్లోని ప్రాజెక్టులకు నిధుల్లో ప్రాధాన్యం ఇచ్చింది. ఎప్పటిలాగే కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టుల రుణాల చెల్లింపులకు నిర్వహణ పద్దులో సింహభాగం నిధులు కేటాయించింది. ప్రాజెక్టుల నిర్వహణకు, వరద నియంత్రణా చర్యలకు బడ్జెట్‌లో నిధులు ప్రతిపాదించిన సర్కార్, చిన్న నీటి పారుదల రంగానికి పద్దును పెంచింది. - మిగతా3లో



## భారత వైఖరిని మోదీ చెప్పారు

- యుద్ధంపై భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- 'చర్చలు, దౌత్యంతో సమస్యలను పరిష్కరించుకోవాలని మోదీ చెప్పారు
- ప్రపంచం సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది
- మీకు తెలుసు, ప్రస్తుతం ప్రపంచంలో యుద్ధం జరుగుతోంది
- ఉద్రిక్తతలు తగ్గించేందుకు దౌత్య ప్రయత్నాలు చేయాలి

## ఆరు గ్యారంటీల్లో అరగ్యారంటీ కూడా

# ఇప్పటివరకు అమలు కాలేదు

- బీఆర్ఎస్ సీనియర్ నేతలు, లీగల్ సెల్ విభాగంతో కేటీఆర్ సమావేశం
- ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత అంశంపై ప్రైవేట్ మెంబర్ బిల్లుపై చర్చ
- గ్యారంటీలకు చట్టబద్ధత కోరుతూ ప్రైవేటు మెంబర్ ప్రవేశపెట్టనున్నామని వెల్లడి



హైదరాబాద్

ఆరు గ్యారంటీలపై సీఎం రేవంత్ రెడ్డి సంతకం చేసిన దస్త్రం కనిపించకుండా పోయిందన్న బీఆర్ఎస్ నేత కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం 4 కోట్ల మందికి టోపీ పెట్టిందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నేతలు, లీగల్ సెల్ విభాగంతో కేటీఆర్ సమావేశం అయ్యారు. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత అంశంపై ప్రైవేట్ మెంబర్ బిల్లుపై చర్చించారు. అనంతరం కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం రోజున 6 గ్యారంటీల దస్త్రంపై సంతకం చేశారని, అభయహస్తం అనే దస్త్రంపై - మిగతా3లో



## ఇరాన్‌పై దాడులను ఖండించడంలో మోదీ సర్కార్ విఫలం

- ఇది పిరికితనానికి, ద్రోహానికి నిదర్శనం
- కాంగ్రెస్ ఘాటు విమర్శలు
- ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దాడులను ఖండించడంలో మోదీ ప్రభుత్వం విఫలం
- ఇది భారత నాగరికత విలువలకు ద్రోహం చేసినట్లే- కాంగ్రెస్ విమర్శలు

## త్వరలో తెలంగాణకు

# ప్రధాని మోదీ!

- రానున్న పది, పదిహేను రోజుల్లో మోదీ పర్యటన ఉండే అవకాశం
- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాని మోదీ.. తమిళనాడులో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు
- ఈ క్రమంలో మోదీ తెలంగాణలో కూడా పర్యటించేలా స్థానిక నేతలు ప్లాన్ చేస్తున్నారు.
- ఇప్పటికే స్థానిక నేతలకు మోదీ టూర్‌పై రాష్ట్ర నాయకత్వం సంకేతాలు ఇచ్చినట్టు సమాచారం



హైదరాబాద్

ప్రధాని నరేంద్ర మోదీ త్వరలోనే తెలంగాణలో పర్యటించనున్నట్టు సమాచారం. రానున్న పది, పదిహేను రోజుల్లో మోదీ పర్యటన ఉండే అవకాశం ఉంది. మోదీ పర్యటన, జీహెచ్ఎంసీ ఎన్నికలే ప్రధాన ఎజెండాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పార్టీ నేతలతో సమావేశం కానున్నారు. వివరాల మేరకు.. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాని మోదీ.. తమిళనాడులో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈ క్రమంలో మోదీ తెలంగాణలో - మిగతా3లో

## అమెరికాకు ఆ అవకాశం ఇస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయ్


- బ్రిటన్‌కు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్
- 'ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ చేస్తున్న ఈ యుద్ధంలో భాగం కావాలని బ్రిటన్ ప్రజల్లో అధిక శాతం మంది కోరుకోవడం లేదు.
- ప్రధాని స్టార్మర్ మాత్రం సొంత ప్రజల అభిప్రాయాన్ని విస్మరించి, ఇరాన్‌పై దాడికి యూకే స్థావరాలను వినియోగించుకునే అవకాశం ఇస్తున్నారు
- తద్వారా ఆయన బ్రిటిష్ ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్నారు



## కేరళలో మరోసారి

# షిగెల్లా కలకలం

- 12మందికి పాజిటివ్- ఒక చిన్నారి మృతి!
- షిగెల్లా కేసులు పెరుగుతుండటంతో ప్రజల్లో ఆందోళన
- తాజాగా 12 మందికి వైరస్ సోకినట్లు వెల్లడి
- ఆరోగ్య శాఖ, గ్రామపంచాయతీ అప్రమత్తం
- నివారణ చర్యలు ముమ్మరం





## స్వేచ్ఛా నౌకాయానం, సముద్ర మార్గాల భద్రత ముఖ్యం

- ఇరాన్ అధ్యక్షుడితో ప్రధాని మోదీ
- ఇరాన్ అధ్యక్షుడు పెజిష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడిన ప్రధాని
- ఈద్, నౌరోజ్ శుభాకాంక్షలు తెలిపిన పీఎం
- పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పుతాయని ఆశిస్తున్నాను
- ప్రాంతీయ స్థిరత్వాన్ని దెబ్బతీసే మౌలిక సదుపాయాలపై దాడులను ఖండించాను."

## వృద్ధులు, విశ్రాంత ఉద్యోగులే

# టార్గెట్

- డిజిటల్ అరెస్ట్‌లతో రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు
- రోజుకో రకంగా చెలరేగిపోతున్న సైబర్ నేరగాళ్లు
- డబ్బు పోగొట్టుకుని తీవ్రమైన మానసిక ఒత్తిడిలో వృద్ధులు, విశ్రాంత ఉద్యోగులు
- న్యాయ వ్యవస్థలో డిజిటల్ అరెస్ట్ అనే పదమే లేదంటున్న పోలీసులు
- డిజిటల్ అరెస్ట్ పేరుతో రూ.1.66 కోట్లు కాజేసి



హైదరాబాద్

జీవితకాలంలో ఎటువంటి మచ్చ లేకుండా పనిచేసి రిటైర్డ్ అయి ప్రశాంతమైన జీవితం గడుపుతున్నారు వాళ్లు. మహిళలకు అభ్యంతరకరమైన కాల్స్, మెసేజ్‌లు చేస్తున్నారని మిమ్మల్ని అరెస్ట్ చేయబోతున్నామని చెబితే ఎలా ఉంటుంది. అసలే వృద్ధులు పరువు పోతుందన్న భయంతో సైబర్ నేరగాళ్లు అడిగినంతా ముట్టజెబుతున్నారు. పోలీసులు, మీడియా చేస్తున్న అవగాహనతో ఇటీవల కేసుల సంఖ్య తగ్గినా కోట్ల రూపాయల మేర సైబర్ నేరగాళ్లు కాజేస్తుండటం కలకలం సృష్టిస్తోంది. సైబర్ నేరగాళ్లు దొరికిన ఏ చిన్న అవకాశాన్ని కూడా వదలట్లేదు. వివిధ రకాల నేరాలతో అమాయకుల నుంచి కోట్ల రూపాయలు కాజేస్తున్నారు. ప్రధానంగా డిజిటల్ అరెస్ట్ కేసుల్లో వృద్ధులు, విశ్రాంత ఉద్యోగులే టార్గెట్‌గా కోట్ల రూపాయలను నేరగాళ్లు కాజేస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో ఓ రిటైర్డ్ జడ్జిని డిజిటల్ అరెస్ట్ పేరుతో రూ.1.66 కోట్లు దోచుకున్నారు. ఘటనపై 73 ఏళ్ల విశ్రాంత న్యాయమూర్తి మల్కాజ్‌గిరి పోలీసు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిబ్రవరి 23వ తేదీన గుర్తు తెలియని నంబర్ నుంచి ఒక ఫోన్ కాల్ వచ్చింది. అవతలి వ్యక్తి తాను ఒక సీనియర్ సీబీఐ అధికారిని అని తన పేరు దీపక్ కుమార్ అని పరిచయం చేసుకున్నాడు. మీ ఆధార్ కార్డుతో - మిగతా3లో

# ‘స్వేచ్ఛా నౌకాయానం, సముద్ర మార్గాల భద్రత ముఖ్యం’

పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఇరాన్? అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్‌తో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ఇరాన్ అధ్యక్షుడికి ఈద్?, నౌరోజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ సీజన్ పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ పశ్చిమాసియాలోని కీలక మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దాడులు ప్రాంతీయ స్థిరత్వానికి ముప్పు కలిగిస్తాయని, ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ నౌకాయాన స్వేచ్ఛను కాపాడడం, సముద్ర రవాణా మార్గాలను సురక్షితంగా ఉంచడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. అంతేకాదు ఇరాన్?లో ఉన్న భారత పౌరుల భద్రతకు సంబంధించి అక్కడి ప్రభుత్వం అందిస్తున్న నిరంతర సహకారానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు.

“ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ మసూద్ పెజెష్కియాన్‌తో మాట్లాడి ఈద్, నౌరోజ్ శుభాకాంక్షలు తెలియజేశాను. ఈ పండుగలు పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పుతాయని ఆశిస్తున్నాను. ప్రాంతీయ స్థిరత్వాన్ని దెబ్బతీసే మౌలిక సదుపాయాలపై దాడులను ఖండించాను.”

**దౌత్య సంబంధాలు**

ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్?లు దాడులు చేయడంతో పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఇరాన్? అధ్యక్షుడితో మోదీ మాట్లాడడం ఇదే రెండోసారి. అంతకు ముందు మార్చి 12న



ఇరువురు నేతలు మాట్లాడుకున్నారు. అప్పుడు ఇరాన్ అధ్యక్షుడు యుద్ధ పరిస్థితుల గురించి వివరించారు. అయితే భారత్ మొదటి నుంచి అన్ని సమస్యలను చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కరించుకోవాలని, ఇదే తమ స్థిరమైన విధానమని స్పష్టం చేస్తూ వస్తోంది. వాస్తవానికి పశ్చిమాసియా సంక్షోభం మొదలైనప్పటి నుంచి ప్రధాని మోదీ - సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్?, బహ్రెయిన్?, కువైట్, జోర్డాన్, ఫ్రాన్స్, మలేషియా తదితర దేశాల నాయకులతో సంప్రదింపులు జరిపారు.

**వార్ ఎఫెక్ట్**

గత మూడు వారాలుగా ఇరాన్ వర్సెస్ అమెరికా, ఇజ్రాయెల్?ల మధ్య దాడులు, ప్రతిదాడులు నిరంతరాయంగా కొనసాగుతూ ఉన్నాయి. ముఖ్యంగా ఇరాన్ ప్రతీకార దాడులకు దిగి ఇజ్రాయెల్?తో సహా, తన పొరుగు దేశాల్లో ఉన్న అమెరికన్ మిలటరీ బేస్‌లను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తోంది. అంతేకాదు ప్రపంచ చమురు రవాణాలో దాదాపు 20 శాతం మేర జరిగే హర్మూజ్ జలసంధిని తన నియంత్రణలోకి తీసుకుంది. దీనితో ప్రపంచవ్యాప్తంగా చమురు సహా మిగతా ఇంధన సమస్యలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ కొన్ని ఎంచుకున్న చమురు నౌకలను మాత్రమే హర్మూజ్ గుండా వెళ్లేందుకు అనుమతి ఇస్తోంది.

**ఇరాన్ ప్రస్తుత పరిస్థితి ఏమిటి?**

అలీ ఖమేనీ మృతి తర్వాత, ఆయన కుమారుడు మోజ్తబా ఖమేనీ ఇరాన్ సుప్రీం లీడర్‌గా ఎన్నికయ్యారు. ఆయన కూడా యుద్ధ రంగంలో తగ్గేది లేదంటున్నారు. అందుకే అమెరికా, ఇజ్రాయెల్?పై ప్రతీకార దాడులు కొనసాగిస్తున్నారు. దీనితో యుద్ధం మరింత తీవ్రమవుతోంది. మరోవైపు ఇరాన్?లోని అత్యంత కీలకమైన నతాంజ్ యురేనియం శుద్ధి కేంద్రంపై అమెరికా, ఇజ్రాయెల్?లో సంయుక్తంగా వైమానిక దాడులు జరిపాయి. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వ వార్తా సంస్థ తస్నిమ్? ధ్రువీకరించింది. అయితే ఈ దాడి తర్వాత ఎలాంటి రేడియోధార్మిక పదార్థాలు వెలువడలేదని పేర్కొంది. కనుక అణుకేంద్రం సమీపంలో నివసించే ప్రజలకు ఎలాంటి ముప్పు లేదని అధికారులు తెలిపారు. ఇంతకు ముందు అంటే గురువారం ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ ద్రవీకరణ కేంద్రమైన ఖతార్?లోని రాస్ లఫ్ఫాన్? పారిశ్రామిక నగరంపై ఇరాన్? బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడింది. దీనితో తమ దేశ ఎల్ఎన్‌జీ ఎగుమతి సామర్థ్యం 17 శాతం మేర పడిపోయిందని, తమకు భారీ నష్టం వాటిల్లిందని ఖతార్ రక్షణ మంత్రిత్వశాఖ పేర్కొంది.

# ఇరాన్‌పై దాడులను ఖండించడంలో మోదీ సర్కార్ విఫలం

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్?లు చేస్తున్న దాడుల విషయంలో మోదీ సర్కార్ అనుసరిస్తున్న వైఖరిపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఇరాన్?పై జరుగుతున్న వైమానిక దాడులను, ఆ దేశ అగ్రనేతల హత్యలను, అక్కడ బలవంతపు పాలనా మార్పు కోసం జరుగుతున్న ప్రయత్నాలను అడ్డుకోవడంలో మోదీ సర్కార్ పూర్తిగా? విఫలమైందని విమర్శించింది. దాడులను ఖండించకపోవడం నైతిక పిరికితనానికి చిహ్నమని, భారత నాగరికత విలువలకు ద్రోహం చేయడమేనని పేర్కొంది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ శనివారం ఎక్స్? వేదికగా మోదీ సర్కార్?పై విరుచుకుపడ్డారు. “ప్రధాని మోదీ తనకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్? ప్రధాని నెతన్యాహులతో గొప్ప స్నేహం ఉందని చెప్పుకుంటారు. మరి ఆ గొప్ప స్నేహాన్ని ఉపయోగించి, యుద్ధాన్ని ఆపడానికి మోదీ ఎందుకు చొరవ తీసుకోవడం లేదు” అని ప్రశ్నించారు.

“ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ వైమానిక దాడులు ప్రారంభమై సరిగ్గా 21 రోజులు లేదా మూడు వారాలు అవుతోంది. ప్రధాని మోదీ తన ఆర్భాటపు ఇజ్రాయెల్ పర్యటన ముగించుకుని, తిరిగి భారత్?కు వచ్చి కూడ 23 రోజులైంది. కానీ, ప్రస్తుతం భారత్?లో సహా ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆర్థిక అస్థిరతకు దారితీసిన అమెరికా, ఇజ్రాయెల్ వైమానిక దాడులను మోదీ సర్కార్ ఖండించిందా కనీసం విమర్శించిందా? అంటే, దానికి సమాధానం లేదు



పోనీ అమెరికా-ఇజ్రాయెల్?లో ఇరాన్? అగ్రనేతలను లక్ష్యంగా చేసుకొని హత్యలు చేస్తోంది. కనీసం మోదీ ప్రభుత్వం ఆ హత్యలను ఖండించిందా? అంటే, దానికి కూడా సమాధానం లేదు ఇరాన్‌లో అంతర్యుద్ధం వచ్చేలా, అక్కడి ప్రభుత్వాన్ని కూల్చేసి దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న క్రూరమైన ప్రయత్నాలను మోదీ సర్కార్ విమర్శించిందా అంటే, దానికి సమాధానం లేదు పోనీ ఇరాన్?పై చేస్తున్న బాంబు దాడులను, అలాగే గల్ఫ్ దేశాల్లోని ఇంధన, ఇతర మౌలిక సదుపాయాలపై ఇరాన్? చేస్తున్న దాడులను వెంటనే నిలిపివేయాలని చెబుతూ, మోదీ ప్రభుత్వం ఏమైనా దౌత్యప్రయత్నాలు చేసిందా? ఏమైనా చొరవ తీసుకుందా? కాల్పుల విరమణ కోసం ప్రధాని మోదీ తన స్నేహాన్ని ఉపయోగించారా? అంటే, దానికి సమాధానం లేదు ఈ నాలుగు ‘నో’లు మోదీ ప్రభుత్వ నైతిక పిరికితనాన్ని, భారత నాగరికత విలువల పట్ల చేస్తున్న రాజకీయ ద్రోహాన్ని ప్రతిబింబిస్తున్నాయి.”


**మరింత తీవ్రమవుతున్న యుద్ధం**

గత మూడు వారాలుగా కొనసాగుతున్న పశ్చిమాసియా ఉద్రిక్తతలు ఏమాత్రం తగ్గే సూచనలు కనిపించడం లేదు. శనివారం తెల్లవారు జామున కూడా ఇరాన్? తమపై క్షిపణులు ప్రయోగించిందని ఇజ్రాయెల్ పేర్కొంది. మరోవైపు, తమ ప్రధాన చమురు కేంద్రాలు ఉన్న తూర్పు ప్రాంతంలో కేవలం 2 గంటల వ్యవధిలో 20 డ్రోన్?లను కూల్చివేసినట్లు సౌదీ అరేబియా వెల్లడించింది. మరోవైపు ఇరాన్? కూడా ఏమాత్రం వెనక్కు తగ్గడం లేదు. ఇప్పటికే గల్ఫ్ దేశాల్లోని ఇంధన కేంద్రాలపై దాడులు చేస్తున్న ఇరాన్?, ఇకపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటక ప్రాంతాలపై కూడా దాడులు చేస్తామని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో, అమెరికా మరిన్ని యుద్ధ నౌకలను, మరో 2500 మెరైన్స్?ను పశ్చిమాసియాలో మోహరిస్తోంది. కాగా, ఇప్పటి వరకు జరిగిన యుద్ధం వల్ల ఇరాన్?లో 1300 మందికి పైగా, లెబనాన్?లో 1000 మందికి పైగా, ఇజ్రాయెల్?లో 15 మంది, అమెరికాకు చెందిన 13 మంది సైనికులు మరణించారు. లెబనాన్?, ఇరాన్?ల్లో లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు.

# కేరళలో మరోసారి షిగెల్లా కలకలం

కేరళలోని కోజికోడ్ జిల్లాలో షిగెల్లా వ్యాధి కలకలం రేపుతోంది. పెరువయల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎరంజికల్ ప్రాంతంలో తాజాగా మరో 12 మందికి షిగెల్లా సోకినట్లు నిర్ధరణ కావడంతో స్థానిక ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఇప్పటికే కొద్ది రోజుల క్రితం నలుగురికి ఈ వ్యాధి నిర్ధరణ కాగా, వారిలో ఒక చిన్నారి మృతి చెందడం పరిస్థితిని మరింత తీవ్రమయ్యేలా చేసింది. తాజాగా నమోదైన కేసులతో మొత్తం బాధితుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆరోగ్య శాఖ తెలిపిన వివరాల ప్రకారం, కొత్తగా పాజిటివ్ వచ్చిన వారిలో చాలా మంది ఇప్పటికే బాధితులైన వారి కుటుంబ సభ్యులే. దీంతో వ్యాధి ఒకే ప్రాంతంలో వేగంగా వ్యాప్తి చెందుతున్నట్టు అధికారులు భావిస్తున్నారు. ఇదే నేపథ్యంలో ఆరోగ్య శాఖ, గ్రామపంచాయతీ యంత్రాంగం అప్రమత్తమై విస్తృత స్థాయిలో నివారణ చర్యలు చేపట్టింది. ఎరంజికల్, పూవట్టుపరంబ ప్రాంతాలతో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయి. అనుమానిత లక్షణాలు ఉన్న వారిని గుర్తించేందుకు మెడికల్ టీంలు ఇంటింటికీ వెళ్లి పరిశీలనలు నిర్వహిస్తున్నాయి. లక్షణాలు కనిపిస్తున్న వారిని వెంటనే ఆసుపత్రులకు తరలించే ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే మరికొంతమంది అనుమానితులను ఆసుపత్రుల్లో చేర్చి, వారి నమూనాలను సేకరించి పరీక్షలు చేస్తున్నారు.

వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో ఇంటింటికీ బావుల క్లోరినేషన్ కార్యక్రమం చేపట్టారు. తాగునీటి వనరులను శుభ్రపరిచే పనులు వేగవంతం చేశారు. అదనంగా, ఆహార భద్రతా శాఖ అధికారులు రంగంలోకి దిగారు. పరిశుభ్రత లేని పరిస్థితుల్లో పనిచేస్తున్న మూడు ఆహార దుకాణాలను మూసివేయాలని ఆదేశించారు. ప్రజలకు సురక్షితమైన ఆహారం, తాగునీరు అందేలా కట్టుదిట్టమైన



చర్యలు తీసుకుంటున్నారు.

ఈ పరిస్థితిపై పెరువయల్ గ్రామపంచాయతీ అధ్యక్షుడు ఆర్‌వీ జాఫర్ స్పందిస్తూ, షిగెల్లా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో అత్యవసర సమావేశాలు నిర్వహించినట్టు తెలిపారు. ఈద్ రోజున కూడా ఆరోగ్య కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లతో కలిసి సమావేశమై చర్యలను సమీక్షించినట్టు చెప్పారు. పంచాయతీ పరిధిలోని అన్ని వార్డుల్లో కూడా క్లోరినేషన్ పూర్తి చేసినట్టు వెల్లడించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్టు అధికారులు తెలిపారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి, వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై వివరాలు అందిస్తున్నారు. జ్వరము, విరేచనాలు, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా, వ్యాధి వ్యాప్తికి అసలు కారణాలను తెలుసుకునేందుకు అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ముఖ్యంగా తాగునీటి వనరుల నుంచి నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహిస్తున్నారు. పిల్లలు కూడా బాధితుల్లో ఉండటంతో ఆరోగ్య శాఖ మరింత జాగ్రత్తలు తీసుకుంటోంది. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రాపిడ్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటు చేసి, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితులను వెంటనే ఆసుపత్రులకు తరలించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం చేపట్టిన చర్యలతో వ్యాధి వ్యాప్తిని త్వరలోనే అదుపులోకి తీసుకురాగలమనే ఆశాభావాన్ని అధికారులు వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, పరిశుభ్రత పాటిస్తే షిగెల్లా వ్యాధిని సమర్థంగా నివారించవచ్చని ఆరోగ్య శాఖ సూచిస్తోంది.

**షిగెల్లా అంటే ఏంటి అసలు?**

షిగెల్లా అనేది బాక్టీరియా (సూక్ష్మక్రిములు) వల్ల కలిగే ఒక రకమైన అంటువ్యాధి, దీనిని షిగెల్లోసిస్ అని కూడా పిలుస్తారు. ఇది ప్రధానంగా జీర్ణవ్యవస్థను, ముఖ్యంగా ప్రేగులను ప్రభావితం చేస్తుంది. ఈ ఇన్ఫెక్షన్ గురించి కొన్ని ముఖ్యమైన విషయాలు:

ఎలా వ్యాపిస్తుంది?: ఇది చాలా వేగంగా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. కలుషితమైన ఆహారం లేదా నీరు తీసుకోవడం ద్వారా, లేదా ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తిని తాకడం ద్వారా ఇది సంక్రమిస్తుంది.

ప్రధాన లక్షణాలు: విరేచనాలు (తరచుగా రక్తంతో కూడినవి), కడుపు నొప్పి, జ్వరం, మరియు వాంతులు వంటివి దీని ముఖ్య లక్షణాలు.

ఎవరికి ప్రమాదం?: ఇది ఏ వయసు వారికైనా రావచ్చు, కానీ సాధారణంగా 5 ఏళ్లలోపు పిల్లలలో ఎక్కువగా కనిపిస్తుంది.

ముందస్తు జాగ్రత్తలు: చేతులను శుభ్రంగా కడుకోవడం, పరిశుభ్రమైన ఆహారం మరియు నీటిని తీసుకోవడం ద్వారా దీనిని నివారించవచ్చు.

# భారత వైఖరిని మోదీ చెప్పారు

**డెహ్రాడూన్:** పశ్చిమాసియాలో యుద్ధం గురించి ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడిన విషయం తెలిసిందే. భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా పశ్చిమాసియాలో యుద్ధం గురించి స్పందించారు. ఉత్తరాఖండ్‌లో ఓ బహిరంగ సభలో పాల్గొన్న రాజ్‌నాథ్ సింగ్ ఈ సందర్భంగా మాట్లాడారు. ‘చర్చలు, దౌత్యంతో సమస్యలను పరిష్కరించుకోవాలని మోదీ చెప్పారు. ప్రపంచం సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. మీకు తెలుసు, ప్రస్తుతం ప్రపంచంలో యుద్ధం జరుగుతోంది. పశ్చిమాసియాలో జరుగుతున్న దాడులు భారతదేశానికే కాదు మొత్తం ప్రపంచానికీ ఆందోళన విషయం. భారత్ తన వైఖరిని స్పష్టంగా తెలిపింది. యుద్ధానికి పరిష్కారం యుద్ధంతో లభించదని మోదీ చెప్పారు. ఉద్రిక్తతలు తగ్గించేందుకు దౌత్య ప్రయత్నాలు చేయాలి. ప్రధాని మోదీ ప్రయత్నానికి దేశ ప్రజలు మద్దతు ఇవ్వాలి’ అని అన్నారు. కాగా, యుద్ధం ముగింపు గురించి అమెరికా చెబుతున్న మాటలను ఇరాన్ నమ్మడం లేదు. ఇరాన్ ఐఎస్ఎన్ఎ వార్తా సంస్థకు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆ దేశ అధికారి ఒకరు మాట్లాడుతూ.. అమెరికా సైనిక చర్యలు ముగింపు దశకు చేరవచ్చని అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలను తాము నమ్మడం లేదని చెప్పారు. “ట్రంప్ వ్యాఖ్యలను ఇరాన్ నమ్మడం లేదు. అమెరికా సైనిక కార్యకలాపాల్లో మార్పు కనపడడం లేదు. ట్రంప్ చేసిన ప్రకటన వాస్తవ పరిస్థితిని ప్రతిబింబించడం లేదు. ఇప్పుడు ట్రంప్‌కు గుణపాఠం నేర్పాలని ఇరాన్ నిర్ణయించింది” అని అన్నారు. కాగా, శుక్రవారం ట్రంప్ ఇరాన్‌లో సైనిక చర్యలను ముగించే ఆలోచనలో ఉన్నానని చెప్పారు. కానీ, ఆ తర్వాత కాల్పుల విరమణ అమలు చేయాలని అనుకోవడం లేదని తెలిపారు.

## అమెరికాకు ఆ అవకాశం ఇస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయ్..





పశ్చిమాసియాలో యుద్ధం భీకరంగా సాగుతోంది. అమెరికా-ఇజ్రాయెల్ దేశాలు మిస్సైల్‌లు, డ్రోన్‌లతో ఇరాన్ పై విరుచుకుపడుతున్నాయి. ఇరాన్ తనచుట్టూ ఉన్న దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపైన, ఇజ్రాయెల్‌పైన భీకర దాడులు చేస్తున్నది. ఈ ఉద్రిక్తతల నడుమ ఇరాన్, బ్రిటన్ కు తీవ్రమైన హెచ్చరికలు చేసింది. తమపై దాడుల కోసం అమెరికా దళాలకు బ్రిటన్ తన సైనిక స్థావరాలను ఉపయోగించుకునే అవకాశం ఇస్తుందనే వార్తల నేపథ్యంలో ఇరాన్ తీవ్రంగా స్పందించింది. ఈ వివాదంలో బ్రిటన్ జోక్యం శ్రుతి మించితే ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీ హెచ్చరించారు. ఈ మేరకు అరాఘ్చీ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ‘ఎక్స్’ వేదికగా ఒక పోస్ట్ పెట్టారు. ‘ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ చేస్తున్న ఈ యుద్ధంలో భాగం కావాలని బ్రిటన్ ప్రజల్లో అధిక శాతం మంది కోరుకోవడం లేదు. కానీ వారి ప్రధాని స్టార్మర్ మాత్రం సొంత ప్రజల అభిప్రాయాన్ని విస్మరించి, ఇరాన్‌పై దాడికి యూకే స్థావరాలను వినియోగించుకునే అవకాశం ఇస్తున్నారు. తద్వారా ఆయన బ్రిటిష్ ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆత్మరక్షణ హక్కును వినియోగించుకోవడానికి ఇరాన్ వెనుకాడదు’ అని అరాఘ్చీ తన పోస్టులో వార్నింగ్ ఇచ్చారు. ఈ వివాదం తమది కాకపోయినా బ్రిటన్ అనవసరంగా తలదూరుస్తోందని పరోక్షంగా మండిపడ్డారు. ఈ అంశంపై ఇరాన్ అధికారికంగా కూడా తన ఆందోళనను బ్రిటన్‌కు తెలియజేసింది. ఇరాన్ విదేశాంగ మంత్రి అరాఘ్చీ.. బ్రిటన్ హోంమంత్రి యెవెట్ కూపర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. అమెరికాకు సైనిక స్థావరాలను అందుబాటులో ఉంచడాన్ని తమపై జరుగుతున్న దురాక్రమణలో పాలుపంచుకోవడంగానే పరిగణిస్తామని ఆయన స్పష్టంచేశారు. అయితే ఇరాన్ హెచ్చరికలకు బ్రిటన్ కూడా గట్టిగానే బదులిచ్చింది. అరాఘ్చీతో జరిగిన ఫోన్ సంభాషణలోనే హోంమంత్రి యెవెట్ కూపర్ తమ వైఖరిని స్పష్టంచేశారు. బ్రిటన్ స్థావరాలు, భూభాగం, లేదా ఇతర ప్రయోజనాలను లక్ష్యంగా చేసుకోవద్దని కూపర్ హితవు చెప్పారు. అలాంటి ప్రయత్నాలు చేస్తే ఉద్రిక్తతలు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాగా ఈ పరస్పర హెచ్చరికలతో ఇరాన్, బ్రిటన్ మధ్య దౌత్యపరమైన వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఎమ్మెల్సీ పదవికి నీతీశ్- ఎమ్మెల్యే పోస్టుకు నితిన్ రాజీనామా చేసే ఛాన్స్?- ఎందుకంటే?

## రాజ్యసభకు ఎన్నికైన బిహార్ సీఎం నీతీశ్, బీజేపీ చీఫ్ నితిన్ మార్చి 30లోగా తమ పాత పదవులకు రాజీనామా చేసే అవకాశం

ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బిహార్ సీఎం నీతీశ్ కుమార్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ క్రమంలో ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న నీతీశ్, ఎమ్మెల్యేగా ఉన్న నితిన్ మార్చి 30వ తేదీలోపు ఏదో ఒక పదవిని వదులుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 69 ప్రకారం వేరే పదవిలో ఉండి రాజ్యసభకు ఎన్నికైనవారు ఫలితాలు వెలువడిన 14 రోజుల లోపు పాత పదవిని వదులుకోవాల్సి ఉంటుంది. ఈ లెక్కన మార్చి 16న రాజ్యసభ ఎన్నికలు జరిగాయి. దీంతో బిహార్ సీఎం నీతీశ్, కమళదళం చీఫ్ నితిన్ మార్చి 30లోపు తమ పాత పదవులకు రాజీనామా చేయాల్సి ఉంటుంది.

**మార్చి 27,28న రిజైన్ చేసే ఛాన్స్**

కాగా, హిందీ రాష్ట్రాల్లో ఖర్మాసాన్ని బాగా పాటిస్తారు. ఖర్మాసం అంటే సూర్యుడు మీన రాశిలోకి ప్రవేశించిన సమయం. ఇది ఒక నెల రోజుల పాటు కొనసాగే అశుభ సమయం. ఈ సమయంలో వివాహాలు, గృహ ప్రవేశాలు, కొత్త వ్యాపారాల ప్రారంభం వంటి శుభ కార్యాలను చేయరు. ప్రస్తుతం ఖర్మాసం నడుస్తోంది. రాబోయే రెండు వారాల్లో కాస్త అనుకూలమైన ముహూర్తం ఉన్న తేదీలు మార్చి 27 ( శ్రీరామనవమి), 28. ఈ రెండు తేదీల్లో ఏదో ఒక రోజు ఎమ్మెల్సీ పదవికి నీతీశ్, ఎమ్మెల్యే పదవిని నితిన్ నబీన్ రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది.

**సీఎం పోస్టుకు రాజీనామా చేస్తారా?**

అయితే నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రి పదవికి అప్పుడు రాజీనామా చేస్తారో లేదో తెలియదు. ఎందుకంటే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కాకపోయినా ముఖ్యమంత్రిగా ఆయన కొనసాగవచ్చు. నీతీశ్ ప్రస్తుతం బిహార్ శాసన మండలి సభ్యుడిగా ఉన్నారు. ఆయన 2024 మే 7న ఎమ్మెల్సీ ప్రమాణ స్వీకారం చేశారు. నీతీశ్ ఎమ్మెల్సీ పదవీకాలం 2030 మే6న ముగుస్తుంది. మార్చి నెల ఆరంభంలో తాను రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు నీతీశ్ ప్రకటించారు. ఆ తర్వాత కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఇతర ఎన్డీఏ నేతల సమక్షంలో నామినేషన్ వేశారు. మార్చి 16న రాజ్యసభకు ఎన్నికయ్యారు.

**రాజ్యసభకు నితిన్ నబీన్**

మరోవైపు, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ప్రస్తుతం బాంకీపుర్ ఎమ్మెల్యేగా ఉన్నారు. గతేడాది నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన అక్కడి నుంచి పోటీచేసి గెలుపొందారు. నీతీశ్ కేబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులైన వెంటనే గతేడాది డిసెంబర్‌లో మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈ ఏడాది జనవరిలో పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత మార్చి 16న రాజ్యసభకు ఎన్నికయ్యారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 101(2) ప్రకారం ఏ వ్యక్తి కూడా పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలోని ఒకే సమయంలో సభ్యుడిగా కొనసాగడానికి అవకాశం లేదు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 69 ప్రకారం రాజ్యసభ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తేదీ నుంచి 14 రోజుల లోపు ఎన్నికైన వ్యక్తి తన పాత పదవికి ఖాళీ చేయాల్సి ఉంటుంది. ఆ గడువు ముగిసేలోపు రాజీనామా చేయకపోతే ఆ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ స్థానం ఆటోమేటిక్‌గా ఖాళీ అయినట్లుగా పరిగణిస్తారు. మార్చి 16న నీతీశ్, నబీన్ ఇద్దరూ పార్లమెంటు ఎగువ సభకు ఎన్నికైనందున వారు మార్చి 30 నాటికి ఆ రెండు పదవుల్లో ఏదో ఒకదాన్ని ఖాళీ చేయాల్సి ఉంటుంది. అయితే రాజ్యసభ ఎన్నికల్లో గెలిచినవారు ఎగువ సభలో ప్రమాణ స్వీకారం చేయాలి. కానీ దానికి రాజ్యాంగం ఎటువంటి నిర్దిష్ట కాలపరిమితిని నిర్దేశించలేదు. ప్రమాణ స్వీకారం చేసేంత వరకు సభా కార్యకలాపాల్లో పాల్గొనడానికి వీలుండదు.

**జేడీయూ నేతలు ఏమన్నారంటే?**

మరోవైపు, రాజ్యసభకు ఎన్నికైన నీతీశ్ కుమార్ ఎంతకాలం సీఎంగా కొనసాగుతారనే విషయం గురించి ఆయన సన్నిహితుడు, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి విజయ్ కుమార్ చౌదరి ఈటీవీ భారత్‌కు వివరించారు. నీతీశ్ మార్చి 30 నాటికి రాజ్యసభ లేదా ఎమ్మెల్సీ పదవి ఏదో ఒకదానికి రాజీనామా చేయాల్సి రావొచ్చన్నారు. కానీ అప్పటిలోగా ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడం ఆయనకు తప్పనిసరి గానీ, ఆవశ్యకం గానీ కాదని అభిప్రాయపడ్డారు. మన దేశ రాజ్యాంగం ప్రకారం శాసనసభ, శాసనమండలిలో సభ్యుడు కాకపోయినా తదుపరి ఆరు నెలల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగవచ్చని గుర్తుచేశారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు తేదీ ఇంకా ఖరారుకాలేదన్నారు విజయ్ కుమార్ చౌదరి. నీతీశ్‌తో పాటు ఎన్డీఏ అగ్ర నాయకత్వం ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. “మా నాయకుడు నీతీశ్ కుమార్ ముఖ్యమంత్రి పదవికి ఎప్పుడు రాజీనామా చేయాలి, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వాన్ని ఎప్పుడు ఏర్పాటు చేయాలి అనే విషయాలపై నిర్ణయం తీసుకుంటారు.

# సాగునీటి రంగానికి తగ్గిన బడ్జెట్

-మొదటిపేజీ తరువాయి

అన్నిశాఖల మాదిరే నీటి పారుదల రంగానికి సర్కార్ పెద్ద పీట వేసింది. కానీ గతంతో పోలిస్తే అది కాస్త తక్కువగానే ఉంది. గత బడ్జెట్‌లో సాగు నీటి రంగానికి రూ.23 వేల 373 కోట్లు ఉండగా, 2026-27లో రూ.22 వేల 615 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. నిర్వహణా పద్దు కింద రూ.10 వేల 743 కోట్లు, ప్రగతి పద్దు కింద రూ.11 వేల 872 కోట్లు పొందుపరిచారు. గతేడాదితో పోలిస్తే ప్రగతి పద్దు చాలా స్వల్పంగా పెరగ్గా, నిర్వహణా పద్దు తగ్గింది. నిర్వహణా పద్దు కింద భారీ నీటి పారుదల ప్రాజెక్టుల రుణాలకు చెందిన చెల్లింపుల కోసం నిధులు పొందుపరిచారు.

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కార్పొరేషన్ కింద తీసుకున్న రుణాల చెల్లింపు కోసం రూ.6 వేల 191 కోట్లు కేటాయించారు. జల వనరుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ద్వారా వివిధ ప్రాజెక్టులకు తీసుకున్న రుణాల చెల్లింపులకు రూ.2 వేల 688 కోట్లు బడ్జెట్?లో కేటాయించారు. సాగు నీటి ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతుల కోసం ఆపరేషన్ అండ్ మెయింటనెన్స్ (ఓ అండ్ ఎం) విభాగానికి రూ.350 కోట్లు కేటాయించారు. అందులో ఆనకట్టలు, సంబంధిత పనుల కోసం రూ.200 కోట్లు ఉండగా, కాల్వల నిర్వహణకు రూ.150 కోట్లు ఉన్నాయి. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడం ప్రభుత్వ ప్రాధాన్యతల్లో ఒకటిగా భావిస్తుంది.

వారసత్వంగా వచ్చిన పెండింగ్ ప్రాజెక్టులు, కొనసాగుతున్న ప్రాజెక్టుల పూర్తికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొంది. పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాలు, ఎస్?ఎల్?బీసీ, ఉదయ సముద్రం, డిండి, జాన్‌పాడు, మోతె, దేవాదుల, సీతారామ, చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకాలతో పాటు గౌరవెల్లి, ఎర్రుపాలెం లిఫ్ట్, ఇతర ముఖ్యమైన ప్రాజెక్టులను పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నట్లు వివరించింది.

### ఏ ప్రాజెక్టుకు ఎన్ని రూ.కోట్లు కేటాయించారంటే

ప్రగతి పద్దు కింద కేటాయింపుల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో పలు దశల్లోని ప్రాజెక్టులకు ప్రాధాన్యమిచ్చారు. ఎస్.జైపాల్ రెడ్డి పాలమూరు - రంగారెడ్డి



ఎత్తిపోతల పథకానికి రూ.1800 కోట్లు ప్రతిపాదించారు. మక్తల్ - నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతలకు రూ.11 వందల 1, కల్వకుర్తి ఎత్తిపోతలకు రూ.800 కోట్లు, నెట్టెంపాడుకు రూ.250, రూ.బీమాకు రూ.119, జూరాలకు రూ.90, కోయిల్ సాగర్‌కు రూ.71 కోట్లు పొందుపరిచారు. నల్గొండ జిల్లాలోని ఎస్?ఎల్?బీసీకి రూ.800, డిండికి రూ.600, ఎర్రుపాలెం ఎత్తిపోతలకు రూ.369 కోట్లు, ఎస్సారెస్పీకి రెండో దశకు రూ.249, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి రూ.196 కోట్లు కేటాయించారు.

ఎల్లంపల్లికి రూ.449, దేవాదులకు 445, సీతారామ ఎత్తిపోతలకు 320, వరద కాల్వకు రూ.249 కోట్లు పొందుపర్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రగతి పద్దులో భారీగా తగ్గించి కేవలం రూ.230 కోట్లు మాత్రమే ప్రతిపాదించారు. లోయర్ పెన్‌గంగకు రూ.177, ఎస్సారెస్పీ తొలి దశకు రూ.120, మంచిర్యాలకు ప్రొటెక్షన్ వాల్స్ కోసం రూ.115, మొడికుంట వాగుకు 90, నిజాంసాగర్ ఆధునికీకరణ పనులకు రూ.71 కోట్లు కేటాయించారు. గత ప్రభుత్వం చేసిన చారిత్రక తప్పిదాన్ని సరిదిద్ది, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును చేపడుతున్నట్లు తెలిపిన ప్రభుత్వం, ఆ ప్రాజెక్టు కోసం రూ.52 కోట్లు ప్రతిపాదించింది.

### చిన్న నీటి పారుదల రంగానికి కేటాయింపులు ఇవే

చిన్న నీటి పారుదల రంగానికి రూ.2080 కోట్లు కేటాయించారు. చిన్న నీటి వనరుల నిర్మాణం, మరమ్మతులకు రూ.610 కోట్లు, ఎత్తిపోతల పథకాలకు రూ.170, ఐడీసీ పరిధిలో ఎత్తిపోతల పథకాలకు రూ.510 కోట్లు ప్రతిపాదించారు. చెరువుల పునరుద్ధరణకు 122, మిషన్ కాకతీయకు రూ.459 కోట్లతో పాటు వరద నియంత్రణ కోసం రూ.280 కోట్లు కేటాయించారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన న్యాయమైన వాటా కోసం సుప్రీంకోర్టు, ట్రైబ్యునల్, చట్టబద్ధమైన సంస్థలు, కేంద్రం వంటి ప్రతి వేదిక పైనా ప్రభుత్వం సమర్థంగా పోరాడిందని బడ్జెట్ ప్రసంగంలో తెలిపింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అనేక ప్రాజెక్టుల్లో పూడిక పేరుకుపోయిందన్న సర్కార్, పైలట్ పద్ధతిన పూడికతీత ప్రారంభించినట్లు పేర్కొంది.

# అన్నాఅలా... తమ్ముడు ఇలా...

**నల్గొండ :** కోమటిరెడ్డి బ్రదర్స్. తెలంగాణ పాలిటిక్స్‌లో ఇదో ట్యాగ్ లైన్. అందుకు తగ్గట్లు వారు కూడా ఓ బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారు. కానీ ఆ అన్నదమ్ముళ్ల తీరే సమ్‌థింగ్ డిఫరెంట్. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు. వెంకట్‌రెడ్డి ఆల్రెడీ మంత్రిగా ఉన్నారు. ఆర్ అండ్ బీ, సినిమాటోగ్రఫీ శాఖలు నిర్వహిస్తున్నారు. రాజగోపాల్‌రెడ్డి అమాత్య యోగం దక్కట్లేదన్న అసంతృప్తితో రగిలిపోతున్నారు. సీఎం రేవంత్ టార్గెట్‌గా బాణాలు ఎక్కుపెడుతున్నారు. ఈ క్రమంలో ఆ బ్రదర్స్ రూటు సెపరేటు అయిపోయింది. వెంకట్‌రెడ్డి సీఎం రేవంత్‌కు పాజిటివ్ వాయిస్ వినిపిస్తూనే అప్పుడప్పుడు ట్విస్టులు ఇస్తున్నారు. ఇక రాజగోపాల్‌రెడ్డి మాత్రం మంత్రి పదవి దక్కే వరకు తగ్గేదేలే అన్నట్లుగా అసంతృప్తి సెగ రాజేస్తున్నారు. దీంతో ఈ ఇద్దరు బ్రదర్స్ తీరు కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. సీఎం రేవంత్‌కు కంట్లో నలుసులా..కొరకరాని కొయ్యలా తయారైందట.కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా ఉండి..సినిమా అవార్డుల ప్రదానోత్సవానికి దుమ్మా కొట్టడం హాట్ టాపిక్‌గా మారింది. గద్దర్ అవార్డ్స్ ఫంక్షన్‌లో కోమటిరెడ్డి కనిపించకపోవడం చర్చనీయాంశం అవుతోంది. కోమటిరెడ్డి తన శాఖను గాలికి వదిలేసి..లేనిపోని ఇష్యూల జోలికి వెళ్తున్నారన్న గాసిప్స్ చక్కర్లు కొడుతున్నాయి. అసలు తన శాఖలో జరిగే వ్యవహారాలు తనకు తెలియదన్నట్లుగా అప్పుడప్పుడు స్టేట్‌మెంట్లు ఇస్తూ చర్చకు దారి తీస్తున్నారాయన. సినిమా టికెట్ల రేట్ల పెంపుతో తనకు సంబంధం లేదని ఓసారి..ఇక నుంచి ఏ సినిమాకు టికెట్ల రేట్ల పెంపు ఉండదని మరోసారి పొంతన లేని వ్యాఖ్యలు చేసిన ఆయన ఇప్పుడు ఇంకో ట్విస్ట్ ఇచ్చారు. సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా ఉండి..ఏకంగా గద్దర్ అవార్డుల ప్రదానోత్సవానికి హాజరు కాలేదు. అయితే బిజీగా ఉండటం వల్లే రాలేదా? లేక వెంకట్‌రెడ్డి అసంతృప్తిగా ఉన్నారా? అనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఇంతకంటే రెండ్రోజుల ముందే జగ్గారెడ్డిని పీసీసీ చీఫ్‌గా చేయాలని ఓ గత్తర లేపారు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. జగ్గారెడ్డి మరో పీజేఆర్ అని..ఆయన లాంటి మాస్ లీడర్‌ను టీపీసీసీ చీఫ్‌గా నియమిస్తే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 100 సీట్లు వస్తాయంటూ చర్చకు తెరలేపారు. దీంతో వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్‌లోని బీసీ నేతల నుంచి





వ్యతిరేకత వ్యక్తం అవుతోందట.ఇక ఇప్పటికే మంత్రి పదవి విషయంలో అన్నదమ్ముళ్ల మధ్య కోల్డ్ వార్ నడుస్తుందని అంటుంటారు. వెంకట్‌రెడ్డిని తప్పిస్తే తప్ప రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇచ్చే అవకాశం లేదన్న అభిప్రాయంలో అధిష్టానం ఉందంటున్నారు. అయితే వెంకట్‌రెడ్డే మంత్రిగా కొనసాగాలని కోరుకుంటున్నారట రేవంత్. రాజగోపాల్‌రెడ్డిని మంత్రివర్గంలోకి తీసుకునేందుకు ఆసక్తి చూపట్లేదట. ఇదే రాజగోపాల్‌రెడ్డి ఫ్రస్ట్రేషన్‌కు కారణమంటున్నారు. ఈ క్రమంలోనే అన్నదో దారి అయితే.. తమ్ముడిది మరో దారి అన్నట్లుగా మారిపోయిందని అంటున్నారు. ట్రిపుల్ ఆర్ రోడ్డు విషయంలో నిర్వాసితుల పక్షాన రాజగోపాల్‌రెడ్డి వాయిస్ వినిపిస్తే..రీజనల్ రింగ్ రోడ్డు పూర్తి చేయడం తన టార్గెట్ అంటూ చెప్పుకుంటూ వస్తున్నారు వెంకట్‌రెడ్డి. ట్రిపుల్ ఆర్ కోసం భూసేకరణ త్వరగా పూర్తి చేయాలంటూ అధికారులను ఉరుకులు, పరుగులు పెట్టిస్తున్నా రాయన. ఇక నల్గొండ డీసీసీ అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత నియామకంపై వెంకట్‌రెడ్డి సుర్రుబుర్రులాడితే.. రాజగోపాల్ రెడ్డి కైలాష్ నేతకు పగ్గాలు అప్పజెప్పడాన్ని స్వాగతించారు. ఇక సీఎం రేవంతే ఇంకో పదేళ్లు సీఎంగా ఉండాలని ఆకాంక్షిస్తూ..దేవుడ్ని కోరుకున్నాని వెంకట్‌రెడ్డి చెప్తే..తానే సీఎం అని రేవంత్ ఎలా చెప్పుకుంటారంటూ అటాక్ చేశారు రాజగోపాల్‌రెడ్డి. తనకు మంత్రి పదవి ఇవ్వట్లేదన్న అసంతృప్తితో పలువురు ఎమ్మెల్యేలతో రాజగోపాల్‌రెడ్డి డిన్నర్ మీటింగ్ నిర్వహించారన్న టాక్ కూడా అధికార పార్టీని కలవరపెడుతోంది.ఇలా ఇష్యూ ఏదైనా..టాపిక్ మరేదైనా.. చెరో తీరు స్పందిస్తూ అన్నదమ్ముళ్లు సీఎం రేవంత్‌కు కొరకరాని కొయ్యలా మారారాన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. కరువమంటే కప్పుకు కోపం.. విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా..కోమటిరెడ్డి బ్రదర్స్ ఎవరి మాట వినే పరిస్థితి లేదట. పైగా తీరు మార్చుకోమని చెప్పే సాహసం కూడా ఎవరూ చేయట్లేదట. దీంతో వాళ్లిద్దరి తీరుతో సీఎం రేవంత్ విసిగిపోయారని ఇన్ సైడ్ టాక్. వెంకట్‌రెడ్డి వ్యవహార శైలి మారేదెప్పుడో? రాజగోపాల్‌రెడ్డి అసంతృప్తి చల్లారేదెప్పుడో చూడాలి.

# టిక్కెట్ లేని ప్రయాణికుల నుంచి రూ.223 కోట్ల వసూళ్లు

**హైదరాబాద్ :** దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో టికెట్ తనిఖీ ప్రక్రియలో రూ. 223.60 కోట్ల రికార్డు ఆదాయాన్ని రాబట్టినట్లు రైల్వే అధికారులు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రైల్వే బోర్డు నిర్దేశించిన రూ . 221.08 కోట్ల లక్ష్యాన్ని, సంవత్సరం ముగియడానికి 14 రోజుల ముందే ఈ జోన్ అధిగమించింది. ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా టికెట్ తనిఖీ ద్వారా వచ్చిన అత్యధిక ఆదాయం ఇదే కావడం విశేషం. ఇంతకు ముందు 2023-24 సంవత్సరం లో రూ . 220.81 కోట్ల ఆదాయం వచ్చింది.టికెట్ లేని ప్రయాణం, ముందుగా బుక్ చేయని లగేజీ మొదలైన వాటిపై నమోదైన కేసుల ద్వారా ఈ ఆదాయం ఆర్జించినట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఈ జోన్ ప్రస్తుత సంవత్సరంలో, 2025 అక్టోబర్ 18 న ఒకే రోజులో టికెట్ తనిఖీ ద్వారా రూ . 1.85 కోట్ల రికార్డు ఆదాయాన్ని ఆర్జించింది. రైల్వేలలో టిక్కెట్ల తనిఖీ



అనేది, టిక్కెట్టు లేని, సరైన ఆధారాలు లేకుండా చేసే ప్రయాణాలను అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది అలవాటుగా ప్రతినిత్యం టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేసేవారిని నిరోధిస్తూ, బుకింగ్ విండోల ద్వారా టిక్కెట్ల అమ్మకాలు పెరగడానికి దోహదపడుతుంది.రైలు ప్రయాణంలో అధీకృత టిక్కెట్ లేదా ప్రయాణ పత్రం కలిగి ఉండటం ప్రాముఖ్యత గురించి సాధారణ ప్రజలలో అవగాహన కల్పించడానికి కూడా ఇది సహాయపడుతుందని రైల్వే అధికారులు తెలిపారు. అంతేకాకుండా టిక్కెట్ల తనిఖీ చెల్లుబాటు అయ్యే టిక్కెట్లతో ప్రయాణించడంలో ఉండే సౌకర్యం గురించి ప్రయాణికులకు మార్గనిర్దేశం చేయడానికి తోడ్పడుతుంది. ప్రయాణీకుల సౌకర్యాన్ని మెరుగుపరచడానికి, టిక్కెట్ల అమ్మకాలను పెంచడానికి, బుకింగ్ విండోతో పాటు, టిక్కెట్ల జారీ కోసం టిక్కెటింగ్ వ్యవస్థలో అనేక డిజిటల్ కార్యక్రమాలు ప్రవేశపెట్టినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ డిజిటల్ కార్యక్రమాలలో రైల్ వన్ యాప్, బుకింగ్ కౌంటర్ల దగ్గర ఏటీవీఎంలు, స్టేషన్లలో క్యూఆర్ కోడ్‌ల టిక్కెట్ కొనుగోలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ పేర్కొన్నారు.

## వృద్ధులు, విశ్రాంత ఉద్యోగులే టార్గెట్

-మొదటిపేజీ తరువాయి

లింక్ అయిన 2 మొబైల్ నంబర్‌లను ఉపయోగించి మహిళలకు అభ్యంతరకరమైన కాల్స్, మెసేజ్‌లు చేసేందుకు ఉపయోగిస్తున్నారని ఈ వ్యవహారంపై బెంగళూరు ఇందిరానగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందని భయపెట్టాడు.

### పరువుపోతుందని భయంతో

ఆ కాల్‌లో మాట్లాడుతుండగా మరో సైబర్ నేరగాడు కాన్ఫరెన్స్‌లోకి వచ్చాడు. తాను సీఐ గౌరవ్ సారథి అని చెప్పాడు. మానవ అక్రమ రవాణా కేసులో రిటైర్డ్ జడ్జి నిందితుడిగా ఉన్నట్లు ఆ రెండో వ్యక్తి చెప్పాడు. ఈ మేరకు సుప్రీంకోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్లు కూడా చెప్పాడు. అయితే ఈ విషయాన్ని స్నేహితులు, కుటుంబసభ్యులు సహా ఎవరికీ చెప్పొద్దని సైబర్ నేరగాళ్లు హెచ్చరించారు. మానవ అక్రమ రవాణా, మనీలాండరింగ్, దొంగతనం కేసులు ఉన్నాయని బెదిరింపులకు దిగి బ్యాంక్ అకౌంట్ వివరాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీడియోకాల్‌లో ఎటూవెళ్లకుండా నిర్బంధించారు. అరెస్ట్ చేస్తారని భయపడిన ఆ రిటైర్డ్ జడ్జి పరువు, ప్రతిష్ఠకు భంగం కలుగుతుందని భయపడి ఫిబ్రవరి 25 నుంచి మార్చి 2 మధ్య వారికి రూ.1.66 కోట్లు బదిలీ చేశారు.

### రూ.7.12 కోట్లు ట్రాన్స్‌ఫర్

మరో కేసులో హైదరాబాద్ కి చెందిన 81 ఏళ్ల వృద్ధుడికి వాట్సాప్ కాల్ వచ్చింది. మొదట కొరియర్ కంపెనీ ఉద్యోగిగా మాట్లాడారు. వృద్ధుడి పేరుతో డ్రగ్స్ ఉన్న పార్సిల్ విదేశాలకు వెళ్తుందని చెప్పారు. తర్వాత తాము పోలీసులమని చెప్పి వీడియో కాల్‌లో విచారణ ప్రారంభించారు. బాధితుడిని "డిజిటల్ అరెస్ట్" చేశామని చెప్పి మ్యూచువల్ ఫండ్స్, ఎఫ్?డీలు బ్రేక్ చేయించి 7.12 కోట్ల రూపాయలు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. "మీ ఫోన్‌ను ఎవరో వినియోగించి వేరే వారిని ఇబ్బందులకు గురిచేశారు అనే మార్గంలో నేరగాళ్లు వస్తున్నారు. మేము ఇతర రాష్ట్రాలకు చెందిన పోలీసులమని చెబుతూ డిజిటల్ అరెస్టులో ఉన్నారని చెబుతున్నారు. పరువు పోతుందనే విషయాన్ని ఆసరాగా చేసుకుని డిజిటల్ అరెస్టు చేస్తున్నారు"

### డిజిటల్ అరెస్ట్ అనే పదమే లేదు

డిజిటల్ అరెస్ట్ పేరుతో చేస్తున్న సైబర్ నేరాల్లో డబ్బు పోగొట్టుకున్న వృద్ధులు తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉంటున్నారని పోలీసులు చెబుతున్నారు. తాను అరెస్ట్ అయినా ఫరవాలేదని బంధువులకు, పిల్లలకు చెబితే వారిని కూడా అరెస్ట్ చేస్తామని చెప్పారని అందుకే ఎవరికీ చెప్పలేదని పోలీసుల ముందు వాపోతున్నారు. ఇలా ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బాధితులు తమ జీవితకాలం సంపాదన మొత్తాన్ని నేరగాళ్లకు ముట్టజెబుతున్నారని పోలీసులు చెబుతున్నారు. న్యాయ వ్యవస్థలో అసలు డిజిటల్ అరెస్ట్ అనే పదమే లేదని తెలిపారు.

### అనుమానాస్పద లావాదేవీలు జరిపితే

సైబర్ సెక్యూరిటీ బ్యూరో బ్యాంక్ అధికారులతో సమావేశమై ఒకేసారి లక్షల రూపాయలు బదిలీ చేయడం ఫిక్స్‌డ్ డిపాజిట్లు క్లోజ్ చేయడం వంటి అనుమానాస్పద లావాదేవీలు జరిపితే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. బాధితుల ఆందోళలను గుర్తించి ఎందుకు డబ్బు బదిలీ చేస్తున్నారో ఆరా తీయాలని బ్యాంకు అధికారులకు చెప్పినట్లు తెలిపారు. ఎవరైనా వీడియోకాల్ చేసి డిజిటల్ అరెస్ట్ అని చెబితే మోసమని గుర్తించాలని పోలీసులు చెబుతున్నారు.

## త్వరలో తెలంగాణకు ప్రధాని మోదీ!

-మొదటిపేజీ తరువాయి

కూడా పర్యటించేలా స్థానిక నేతలు ప్లాన్ చేస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా బీబీనగర్ ఎయిమ్స్ ప్రారంభోత్సవం సహా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టే అవకాశం ఉంది. అలాగే, గ్రేటర్ మున్సిపల్ ఎన్నికల కోసం పరేడ్ గ్రౌండ్లో ప్రధాని మోదీ బహిరంగ సభకు బీజేపీ ప్లాన్ చేస్తోంది. ఇక, ఇప్పటికే స్థానిక నేతలకు మోదీ టూర్‌పై రాష్ట్ర నాయకత్వం సంకేతాలు ఇచ్చినట్టు సమాచారం. ఇందులో భాగంగానే నేడు సికింద్రాబాద్ నేతలతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఇంటర్నల్ సమావేశం ఏర్పాటుచేశారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికలు, మోదీ టూర్ ప్రధాన అజెండాగా ఈ సమావేశం జరగనున్నట్లు సమాచారం. కాగా, మోదీ పర్యటనతో రాష్ట్ర బీజేపీ శ్రేణుల్లో జోష్ పెరిగే అవకాశం ఉంది.

## ఆరు గ్యారంటీల్లో అరగ్యారంటీ కూడా ఇప్పటివరకు అమలు కాలేదు

-మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి తొలి సంతకం చేశారని కేటీఆర్ గుర్తు చేశారు. గవర్నర్ ప్రసంగంలోనూ ఆరు గ్యారంటీలపై సంతకం జరిగిందని చెప్పించారని, ఆరు గ్యారంటీల్లో అరగ్యారంటీ కూడా ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్దత కోరుతూ ప్రైవేటు మెంబర్ బిల్లు ప్రవేశపెట్టనున్నామని ప్రకటించారు. వచ్చే శుక్రవారం నాడు శాసనసభలో తాము ప్రైవేటు బిల్లు పెట్టాలని నిర్ణయించామని, తాము సభలో బిల్లు ప్రవేశపెట్టేలా అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను కోరుతున్నామని అన్నారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన అంశమే అయినందున ఆ పార్టీ కూడా బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు.

### ఎమ్మెల్యేలపై ఒత్తిడి తేవాలి

మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్నారని, వెంటనే అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పింఛను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామన్నారని, వెంటనే పెంచాలని అన్నారు. విద్యార్థులకు విద్యా భరోసా కార్డులు ఇస్తామన్నారని, వెంటనే ఇవ్వాలని, కౌలు రైతులకు రూ.15 వేలు ఇస్తామన్నారని, అదీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తాము పెట్టే బిల్లు పాస్ అయితే హామీలన్నీ చట్ట ప్రకారంగా అమలవుతాయని స్పష్టం చేశారు. తాము పెట్టే బిల్లుకు మద్దతు ఇవ్వాలని ప్రజలు వారి ఎమ్మెల్యేలపై ఒత్తిడి తేవాలని కోరారు. "వచ్చే శుక్రవారం నాడు శాసనసభలో మేము ప్రైవేటు బిల్లు పెట్టాలని నిర్ణయించాం. ఆరు గ్యారంటీలకు చట్టబద్దత కోరుతూ ప్రైవేటు మెంబర్ ప్రవేశపెట్టనున్నాం. మేము సభలో బిల్లు ప్రవేశపెట్టేలా అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను కోరుతున్నాం. కాంగ్రెస్ హామీ ఇచ్చిన అంశమే కాబట్టి ఆ పార్టీ కూడా బిల్లుకు మద్దతు ఇవ్వాలి. ఆరు గ్యారంటీలపై సీఎం సంతకం చేసిన దస్త్రం కనిపించకుండా పోయింది రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం రోజున 6 గ్యారంటీల దస్త్రంపై సంతకం చేశారు. అభయహస్తం అనే దస్త్రంపై సీఎం రేవంత్‌రెడ్డి తొలి సంతకం చేశారు. గవర్నర్ ప్రసంగంలోనూ ఆరు గ్యారంటీలపై సంతకం జరిగిందని చెప్పించారు. ఆరు గ్యారంటీల్లో అరగ్యారంటీ కూడా ఇప్పటివరకు అమలు కాలేదు"

## గ్రేటర్ లో కోర్ అర్బన్ యాక్ట్

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మహా నగరాభివృద్ధి కోసం దశాబ్దాల కాలం నాటి పాత చట్టాలను పక్కన పెట్టి, అత్యంత శక్తివంతమైన కోర్ అర్బన్ రీఫార్మ్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ చట్టాన్ని తీసుకువస్తోంది. ప్రస్తుతం అమలులో ఉన్న జీహెచ్ఎంసీ చట్టం స్థానంలో రాబోయే ఈ కొత్త చట్టం, నగర పాలనలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. ప్రధానంగా అక్రమ కట్టడాల నియంత్రణ, చెరువుల సంరక్షణ , విపత్తు నిర్వహణను ఒకే గొడుగు కిందికి తీసుకురావడమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశ్యం.ఈ కొత్త చట్టం ద్వారా హైడ్రా కు తిరుగులేని చట్టబద్ధమైన అధికారాలు లభించనున్నాయి. ఇప్పటివరకు అక్రమ నిర్మాణాల కూల్చివేతకు హైడ్రా అధికారులు ఇతర మునిసిపల్ విభాగాలపై లేదా రెవెన్యూ అధికారుల నోటీసులపై ఆధారపడాల్సి వచ్చేది. కానీ కోర్ చట్టం అమలులోకి వస్తే, హైడ్రా నేరుగా అక్రమ నిర్మాణదారులకు నోటీసులు జారీ చేసే అధికారంతో పాటు, తక్షణమే కూల్చివేతలు చేపట్టే విచక్షణాధికారాలను కూడా పొందుతుంది. దీనివల్ల కాలయాపన తగ్గి, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుంది.నగర పరిధిలోని ప్రభుత్వ భూములు, ఎఫ్‌టీఎల్ పరిధులు , బఫర్ జోన్ల ఆక్రమణలను అడ్డుకోవడంలో ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తుంది. నోటీసులు ఇచ్చే ప్రక్రియను డిజిటలైజ్ చేయడం ద్వారా పారదర్శకతను పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాకుండా, నిబంధనలు ఉల్లంఘించే భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేసేలా కఠిన నిబంధనలను ఇందులో పొందుపరిచారు. ఇది క్షేత్రస్థాయిలో అవినీతిని అరికట్టడానికి దోహదపడుతుందని నిపుణులు భావిస్తున్నారు. కోర్ చట్టం కేవలం అక్రమ కట్టడాల కూల్చివేతకే పరిమితం కాకుండా, భవిష్యత్తులో హైదరాబాద్‌ను ఒక ప్రణాళికాబద్ధమైన ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు పునాదిగా నిలవనుంది.

## సంపాదకీయం

# నీటి పరిరక్షణ సామాజిక బాధ్యత

నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారము. ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపరూపమైన పదార్థము. మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో నీరూ అంతే అవసరం. నీరే లేకపోతే పచ్చని చెట్లు, పారే నదులు, జీవులు, మహాసముద్రాలు ఏమీ ఉండవు. ఇవేమీ లేకుండా ఎండిపోయిన మట్టి గడ్డలా ఉంటుంది భూమి. భూమిమీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. అంతటి అమూల్యమైన నీటి విలువను తెలుసు కోడానికి, దానిని వృథా చేయకుండా అవగాహన కల్పించడానికి ఐక్యరాజ్యసమితి 1993 నుంచి ప్రతి సంవత్సరం మార్చి 22న అంతర్జాతీయ జల దినోత్సవంగా గుర్తించాలని నిర్ణయించింది. ఐక్య రాజ్య సమితి, ప్రపంచ జల దినోత్సవాన్ని 1992 యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ఎన్విరాన్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్, రియో డి జెనీరియో సమావేశంలో ప్రతిపాదించింది. దీన్ని 1993వ సంవత్సరం నుంచి నిర్వహించడం ప్రారంభించారు. మెరుగైన మంచి నీటి వనరుల నిర్వహణ, ప్రాముఖ్యత పట్ల అవగాహనా కల్పించడం కోసం ఐక్య రాజ్య తెలంగాణ ప్రతి సంవత్సరం మార్చి 22ను ప్రపంచ జల దినోత్సవంగా జరుపుతుంది. భారత్‌లో సింధు నాగరికత, ఈజిప్టులో నైలు నది నాగరికత ఇలా ప్రపంచ నాగరికతలు నదీ తీరాలు, నీటి వనరులకు సమీప ప్రాంతంలో విలసిల్లాయి. మన చరిత్రంతా జలవనరుల తోనే ముడిపడి ఉంది. నీటిని పరిరక్షించు కోవాలనే నినాదాన్ని ప్రాచీన నాగరికతలు వెల్లడించాయి. భారతీయులకు నీటి విలువ తెలుసు కనుకే నదులను పూజించే ఆచారం ఉంది. నీటిని పూజించి, నదులకు, చెరువులకు, జలాశయాలకు హారతులిస్తారు. నారం అంటే నీరు. నీటిలో ఉంటాడు కాబట్టి శ్రీమహావిష్ణువుకు నారాయణుడు అని పేరు. నీటినే రూపంగా స్వీకరించి విష్ణువు నీటి విలువను చెప్తున్నాడు. శివుడు ఏకంగా గంగను తన తలపై ధరించి గంగాధరుడయ్యాడు. నీటినివృథా చేయడం సృష్టికి, భగవత్తత్వానికి, సమస్త ప్రాణకోటికి వ్యతిరేకమని పురాణాలు, ప్రాచీన గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. నీరు మూడు రూపాలలో... ఘన రూపం అంటే మంచు గడ్డల రూపంలోను, ద్రవ రూపం, సముద్రాలు, నదులు, తటకములు మొదలగునవి, వాయు రూపంలో భూమండలం పై 71 శాతానికి పైగా ఆవరించి ఉంది. క్రొత్త క్రొత్త సమ్మేళన పదార్థముల తోను, విష పూరిత రసాయన పదార్థాల తోను నీరు కలుషిత మౌతున్నది. అలా కలుషితమైన జలము జల చక్రము ద్వారా తిరిగి ఆవిరి రూపం ధరిస్తుంది. ఈ క్రమంలో ఆ జలం తనలోని ఇతర కలుషిత పదార్థములను, అనగా రసాయన పదార్థములను కూడా కలుపుకొని వాయు రూపంలో మేఘాలుగా మారి అక్కడి వాతావరణం అనుకూలించ గానే ద్రవించి తిరిగి వర్ష రూపంలో తిరిగి భూమిని చేరుతున్నది. ఆ కలుషిత మేఘాలు వర్షించినపుడు రంగులలో వర్షము కురవడము, ఆమ్ల వర్షాలు కురవడము సర్వ సాధారణము. దాంతో ప్రకృతికి అపార నష్టము జగురుతున్నది.జీవ వ్యవస్థలో నీరు మంచి ద్రావణి, ఇందులో చాలా వరకు లవణాలు కరుగుతాయి. అందుకే దాన్ని విశ్వవ్యాప్త దావణి అంటారు. ఇంచుమించు అన్ని జీవ రసాయనాలు నీటిలో కరుగుతాయి. ఇందువల్ల నీరు జీవ పదార్థాల రవాణాకు తోడ్పడుతుంది. నీటి ఎద్దడిని ప్రపంచంలో 80 దేశాలు ఎదుర్కొంటున్నాయి. గొంతు తడుపుకునే చుక్క నీటికోసం మైళ్లకు మైళ్లు నడిచి పోవాల్సిన పరిస్థితిలో కూడా ప్రజలు ఉన్నారు. మంచి నీల్లు దొరకక కుంటల్లో, గుంటల్లో అడుగు బొడుగు మురికి నీటినే తాగాల్సిన దుస్థితిలో ఎంతో మంది ఉన్నారు. వేసవిలో చాలా చోట్ల నీటి కొరత మూలంగా, కనీసం తాగు నీరు దొరకక ఎంతో మంది బిందెలతో బహు దూరం కిలో మీటర్ల వరకు నడిచి వెళ్లి త్రాగు నీటిని తెచ్చుకునే అనివార్య పరిస్థితులను చూస్తూనే ఉన్నాం. మంచినీటి కంటే సముద్రపు నీరు చాలా ఎక్కువ పరిమాణంలో ఉంది. మనం నివసించే భూగోళంలో ఉన్న నీటి వనరులలో 99% ఉన్నది ఉప్పునీరే. ఇది 97% సముద్రాల్లోనే ఉంది. మిగతాది నదులు, చెరువుల్లో ఉంది త్రాగడానికి పనికొచ్చే నీరు 1% మాత్రమే. ఇందులో చెరువుల్లో 0.86%, నదుల్లో 0.02% ఉండగా మిగిలినవి భూగర్భ జలాలు. ప్రపంచ వ్యాప్తంగా త్రాగడానికి ఉపయోగపడే నీరు 0.3% మాత్రమే. నీటితో జీవం అంకురించింది. ప్రకృతి మనుగడ నీటితోనే కొనసాగుతోంది. జీవవైవిధ్య పరిరక్షణ. జీవం జలంతోనే సాధ్యమవు తుంది. ఇవన్నీ తెలిసినా..నీటిని వృథా చేస్తున్నాం..నీటి వనరుల్ని వ్యర్థాలతో కలుషితం చేస్తున్నాం. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడి పోతుం టే..మనకు అందుబాటులో ఉన్న నీటిని వృథా చేస్తున్నాం. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే..2050 నాటికి ఈ భూమ్మీద తాగడానికి పుష్కలమైన నీరు ఉండనే ఉండదని. ప్రజలు స్నానాలు చేయడం మానేసి శరీరానికి రసాయనిక లేపనాలు రాసుకుంటారనీ..(కెమికల్ బాత్) వాటితోనే స్నానాలు చేస్తారనీ..దేశ సరిహద్దుల్లో కాపలా కాయాల్సిన సైనికులు నీటి వనరుల చుట్టు కాపలా కాసా పరిస్థితి ఉంటుందని.. తలంటు కోవడానికి నీరు సరిపోక ప్రజలందరూ బోడి గుండుతో జీవిస్తారనీ, స్త్రీ పురుషులందరూ రోజు తల షేవ్ చేసుకునే పరిస్థితి వస్తుందని దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్యానించారంటే పరిస్థితిని ఎలా ఉంటుందో అంచనా వేయొచ్చు. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా.. ఉన్న నీటిని సద్వినియోగం చేసు కోవడం, వృథాను అరికట్టడం, పొదుపుగా వాడటం, పునర్వి నియోగం..తదితరాలన్నింటికీ ప్రాధాన్య మివ్వాలి.

# మంచినీటి ఊటలు.. పర్యావరణహిత గ్లేసియర్స్

జీవులకు ప్రాణాధారం జలం. భూగృహంపై జీవకోటి ఉనికికి కారణం ద్రవరూపంలో ఉన్న నీరు మాత్రమే. అతి ముఖ్య సార్వత్రిక ద్రావణిగా జలధారలు భూఉపరితలంపై నిరంతరం ప్రవహిస్తానే ఉన్నాయి. భూమిపై ఉన్న జల సంపదలో అత్యధిక మొత్తం సముద్ర జలం రూపంలో లేదా హిమానీనదాలు లేదా గ్లేసియర్స్ రూపంలో ఉండడంతో పాటు కేవలం 3 శాతం మాత్రమే మంచి నీటి జలంగా మానవాళికా అందుబాటులో ఉంటున్నది. ప్రపంచవ్యాప్తంగా మానవాళి తీవ్రమైన నీటి కొరత లేదా నీటి ఒత్తిడిని అనుభవిస్తున్నది. నేడు మార్కెట్‌లో నీటిని పాల వలె అధిక ధరలకు కొనుక్కోవలసిన అగత్యం ఏర్పడింది. రానున్న కొన్ని దశాబ్దాల్లో నీటి కొరత ఎక్కువై దేశాలు, ప్రాంతాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రపంచ జనాభాలో దాదాపు 2.2 బిలియన్ల ప్రజలకు సురక్షిత నీరు అందడం లేదు. రాను రాను నీటి కొరత పెరిగి గొంతులు ఎండిపోయే ప్రమాదం కూడా ఏర్పడనుందని అర్థం అవుతున్నది. మంచి నీటి వనరుల్లో నదులు, చెరువులు, సరస్సులు, వాగులు వంకలు, భూగర్భ జలాలు లాంటి నీటి నిల్వలు వస్తాయి. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు–6 ప్రకారం “2030 నాటికి అందరికీ నీరు – పారిశుద్ధ్యం” అనే లక్ష్యం సుసాధ్యం అయ్యేట్లుగా కనిపించడం లేదు. పెరుగుతున్న జనాభా, వ్యవసాయ – పరిశ్రమలకు నీటి అవసరాలు పెరగడంతో రానున్న రోజుల్లో ప్రపంచ మానవాళి నీటి ఒత్తిడి సంక్షోభంలో పడే విధంగా కనిపిస్తున్నది. తాగు నీరు, సాగు నీరు, పరిశ్రమలు, జన విద్యుత్ కేంద్రాలు, ఉత్పత్తి రంగాలు జల వనరులను అత్యధికంగా వినియోగించుకుంటున్నాయి. ప్రాణికోటి మనుగడకు కారణమైన నీటి కొరతను అధిగమించడానికి ప్రజలకు నీటి ఆవశ్యకత పట్ల తగు అవగాహన పెంచాల్సిన అవసరం ఏర్పడుతున్నదని గమనించిన ఐరాస ప్రతి ఏట 22 మార్చిన “ప్రపంచ నీటి దినోత్సవం లేదా వరల్డ్ వాటర్ డే”ను 1993 నుంచి పాటించుట ఆనవాయితీగా మారింది. నేటి పర్యావరణ కాలుష్యం, వాతావరణ ప్రతికూల మార్పులు, కార్బన్ ఉద్గారాల పెరగడం, హరిత గృహ వాయువులు అధికం కావడం, భూతాపం పెరగడం లాంటి కారణాలతో హిమానీనదాలు లేదా గ్లేసియర్లు వేగంగా కరుగుతూ తరుగుతూ రానున్న ప్రమాద హెచ్చరికగా మారనున్నాయి. గ్లేసియర్లు వేగంగా కరగడం వల్ల సముద్ర మట్టాలు పెరగడం జరిగి మానవాళికా మరో ప్రమాద ఘంటికలు మోగించే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. హిమానీనదాల పరిరక్షణ కేంద్రంగా నేటి మానవాళి తన దృష్టిని పెట్టవలసి ఉందనే విషయాన్ని పరిగణలోకి తీసుకొని 2026 ప్రపంచ నీటి దినం ఇతివృత్తంగా “వాటర్ అండ్ జెండర్ – నీటి ప్రవాహంతో లింగ సమానత్వం” అనబడే అంశం కేంద్రంగా అవగాహన కలిపించడం జరుగుతున్నది. హిమానీనదాల పరిరక్షణే ఏకైక లక్ష్యంగా చేసుకొని 2025 ఏడాదిని “అంతర్జాతీయ హిమానీ నదాల సంవత్సరం”గా కూడా ప్రకటించు తగు ప్రచార కార్యక్రమాలను నిర్వహించుటకు భారీ ఏర్పాట్లు చేయడం జరిగింది. అదే విధంగా ప్రప్రథమంగా 2025, మార్చి 21న “ప్రపంచ గ్లేసియర్స్ దినం” కూడా నిర్వహించడం జరిగింది. క్రియోస్పియర్, వాతావరణ మార్పులు, నీటి చక్రం, ఆర్థికాభివృద్ధి, పర్యావరణం, పౌర సమాజాల మధ్య నెలకొని ఉన్న సంబంధాలను ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతున్నది. నీరు ద్రవ రూపంలో కాకుండా ఘన మంచు రూపంలో అధికంగా ఉన్నపుడు దాని ప్రతికూల ప్రభావం భూమిపై పడుతుంది. దీనితో పాటు 2025–34 దశాబ్దాన్ని కూడా “క్రియోస్పియరిక్ సైన్సెస్ చర్యల దశాబ్దం”గా ప్రకటించడం జరిగింది. ఇదే క్రమంలో నీరు – పారిశుద్ధ్యాలకు సంబంధించిన నివేదికను “వాటర్ టవర్స్ : మౌంటేన్స్ అండ్ గ్లేసియర్స్” అనబడే పేరుతో విడుదల చేయడం జరిగింది.భూతాపం పెరిగిన కొద్ది హిమానీనదాలు క్రమంగా, వేగంగా కరుగుతూ తరిగిపోతున్నాయి. అధిక మొత్తంలో హిమానీనదాలు కరిగితే వరదలు, కొండచరియలు విరిగి పడడం, సముద్ర మట్టాలు పెరగడం, కరువు కాటకాలు రావడం, జీవ వ్యవస్థల్లో లోపాలు జరగడం లాంటి ప్రతికూలాలు అనుభవంలోకి వస్తాయి. 2023లో గ్లేసియర్స్ కరగడం వల్ల 600 గిగాటన్నుల నీరు వ్యర్థంగా ప్రవహిస్తున్నది. భూగోళంపై ఉన్న మంచి నీటిలో 70 శాతం వరకు మంచు రూపంలోనే ఉంటున్నది. గ్లేసియర్స్ కరగడంతో 1900 నుంచి నేటి వరకు దాదాపు 20 సెమీ సముద్ర మట్టం పెరగడం గమనించారు. భూతాపాన్ని తగ్గిస్తేనే గ్లేసియర్స్ కరిగే వేగం అదుపు చేయబడి ఉంటుందని తెలుసుకోవాలి. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ నివేదిక “సహజ వనరుల కొరత” ఆధారంగా విడుదల చేయబడింది. రానున్న రోజుల్లో అతి ముఖ్యమైన కొరత ప్రమాదాల్లో 4వ స్థానం నీటి ఒత్తిడి గుర్తించబడింది. నీరు తాగడానికి, పారిశుద్ధ్యానికి, వ్యవసాయానికి, పరిశ్రమలకు మాత్రమే కాకుండా పర్యావరణ సమతుల్యత కాపాడడంలో కూడా ఉపయోగపడుతుంది. ప్రపంచ నీటి దినం వేదికగా నీటి వనరులను కాపాడడంతో పాటు హిమానీనదాల వేగవంతమైన కరగడాన్ని కూడా తగ్గించడానికి ప్రజలకు పలు మార్గాల్లో ప్రచారాలు పెద్ద ఎత్తున నిర్వహించాల్సింది ఉన్నది. సహజ వనరైన నీటిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ, నీటిని ఆదా చేస్తూ, హిమానీనదాలను రక్షించుకుంటూ రాబోయే తరాలకు సుజల వాతావరణం కల్పిద్దాం, నీటిని చుక్క చుక్క సద్వినియోగం చేసుకుందాం.

# శాస్త్రోతంగానే సీతారాముల కల్యాణం



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవం కేవలం ఒక ధార్మిక వేడుక మాత్రమే కాదు, అది తరతరాల సంప్రదాయానికి, అచంచలమైన భక్తికి మరియు శాస్త్రబద్ధమైన ఆచారాలకు నిలువుటద్దం. ఇటీవలి కాలంలో ఈ మహోత్సవంలో పఠించే 'ప్రవర' విషయంలో తలెత్తిన చర్చలు కేవలం ఆధ్యాత్మిక పరిధులకే పరిమితం కాకుండా, న్యాయస్థానం వరకు చేరడం ఈ అంశం యొక్క గాంభీర్యాన్ని చాటిచెబుతోంది. భద్రాద్రి రాముడిని 'దశరథ తనయుడిగా' సంబోధించాలా లేక 'రామనారాయణుడిగా' కీర్తించాలా అనే ప్రశ్న చుట్టూ జరుగుతున్న ఈ మథనం, సంప్రదాయం మరియు అధికారిక నిర్ణయాల మధ్య ఉన్న ధర్మ సూక్ష్మాన్ని ఎత్తిచూపుతోంది. ఈ నెల 23న హైకోర్టులో జరగబోయే విచారణ, తదనంతరం 27న నిర్వహించ తలపెట్టిన కల్యాణోత్సవం నేపథ్యంలో, భక్తులలో నెలకొన్న ఉత్కంఠ, ఈ వివాదంలోని శాస్త్రీయ కోణాల గురించి తీవ్ర చర్చలు చోటుచేసుకుంటున్నాయి. తెలుగువారి ఆరాధ్య దైవం, మర్యాద పురుషోత్తముడు శ్రీరామచంద్రుడు కొలువైన భద్రాచలం కేవలం ఒక పుణ్యక్షేత్రం మాత్రమే కాదు; అది తరతరాల భక్తి పరంపరకు, అచంచలమైన విశ్వాసానికి మరియు శాస్త్రబద్ధమైన ఆచారాలకు ఒక సజీవ సాక్ష్యం. ప్రతి ఏటా చైత్ర శుద్ధ నవమి నాడు భద్రాద్రిలో జరిగే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం లోకకల్యాణానికి ప్రతీకగా నిలుస్తుంది. అయితే, ఇటీవలి కాలంలో ఈ మహోత్సవంలో పఠించే 'ప్రవర' విషయంలో తలెత్తిన చర్చలు కేవలం ఆధ్యాత్మిక పరిధులకే పరిమితం కాకుండా, సామాజిక ఆందోళనకు మరియు న్యాయస్థాన విచారణకు దారితీశాయి. భద్రాద్రి రాముడిని 'దశరథ తనయుడిగా' సంబోధించాలా లేక 'రామనారాయణుడిగా' కీర్తించాలా అనే ప్రశ్న చుట్టూ జరుగుతున్న ఈ మథనం, ప్రాచీన సంప్రదాయాలకు మరియు ఆధునిక పాలనా నిర్ణయాలకు మధ్య ఉన్న ఒక సున్నితమైన ధర్మ సూక్ష్మాన్ని ఎత్తిచూపుతోంది. ఈ వివాదాన్ని లోతుగా విశ్లేషిస్తే, ఇందులో దాగి ఉన్న చారిత్రక సత్యాలు, ఆగమ శాస్త్ర రహస్యాలు మరియు భక్తుల భావోద్వేగాల మేళవింపు స్పష్టమవుతుంది. భద్రాచలం క్షేత్ర చరిత్రను పరికిస్తే, ఇది 17వ శతాబ్దంలో భక్త రామదాసుగా ప్రసిద్ధి చెందిన కంచర్ల గోపన్న అకుంఠిత దీక్షతో రూపుదిద్దుకున్న అద్భుత ఆధ్యాత్మిక నిలయం. రామదాసు కాలం నుండి నేటి వరకు సీతారాముల కల్యాణం ఒక నిర్దిష్టమైన పద్ధతిలో, వాల్మీకి రామాయణోక్తమైన రీతిలో జరుగుతూ వస్తోంది. వైకుంఠ రాముడిగా, శంఖుచక్రాలతో వెలసిన ఈ స్వామికి కల్యాణం జరిపించే సమయంలో 'ప్రవర' పఠనం అత్యంత కీలకమైన ఘట్టం. హైందవ వివాహ సంప్రదాయంలో ప్రవర అంటే కేవలం వంశవృక్షం కాదు; అది వధూవరుల ఋషి పరంపరను, గోత్రాన్ని, వేద శాఖను మరియు వారి పూర్వీకుల ఘనతను ప్రకటించే ఒక పవిత్ర సంకల్పం. వివాహ వేదికపై వరుడు తన వంశ మూలాలను ప్రకటించడం ద్వారా ఆ సంస్కారానికి ఒక అధికారికత, శాస్త్రబద్ధత చేకూరుతుంది. భద్రాద్రి కల్యాణంలో రాముడి ప్రవరను పఠించేటప్పుడు ఆయనను సూర్యవంశ సంజాతుడిగా, ఇక్ష్వాకు వంశమణిగా, దశరథ మహారాజు కుమారుడిగా అభివర్ణించడం తరతరాలుగా వస్తున్న ఆచారం. అయితే, గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రవరలో 'రామనారాయణ' అనే పదప్రయోగాన్ని చేర్చడం వివాదానికి కేంద్రబిందువైంది. సంప్రదాయ పండితులు, ఆగమ శాస్త్ర నిపుణులు మరియు హిందూ సంఘాల వాదన ప్రకారం, శ్రీరాముడు విష్ణువు యొక్క అవతారమే అయినప్పటికీ, ఆయన 'నర' రూపంలో అవతరించిన పురుషోత్తముడు. రామాయణ అంతరార్థం ప్రకారం రాముడు తనను తాను ఒక సామాన్య మానవుడిగా (ఆత్మానం మానుషం మన్యే) భావించుకుంటూ ధర్మాన్ని ఆచరించి చూపారు. వివాహ సమయంలో వరుడు తన తండ్రి, తాతల పేర్లను చెప్పడం శాస్త్రం. రాముడు దశరథుని కుమారుడిగా భూమిపై జన్మించినప్పుడు, ఆయన వివాహ ప్రవరలో 'దశరథ తనయుడు' అని ఉండాలి తప్ప, దైవత్వపు 'నారాయణ' నామాన్ని చేర్చడం సంప్రదాయ విరుద్ధమని వారు గట్టిగా వాదిస్తున్నారు. ఒక పదం మారినా అది ఆ వివాహ సంస్కారంలోని భావాన్ని, ప్రాచీనతను దెబ్బతీస్తుందని, శతాబ్దాల నాటి రామదాసు సంప్రదాయాన్ని మార్చే హక్కు ఎవరికీ లేదని వారు స్పష్టం చేస్తున్నారు. మరోవైపు, దేవాదాయ శాఖ అధికారులు మరియు కొందరు అధికారిక ఆగమ సలహాదారులు ఈ మార్పును సమర్థిస్తున్నారు. భద్రాద్రిలో వెలసిన స్వామి వైకుంఠ రాముడని, ఆయన చేతిలో శంఖుచక్రాలు ఉన్నాయని, కావున ఆయనను 'నారాయణ' స్వరూపంగా ప్రవరలో పేర్కొనడంలో తప్పేముందని వారు ప్రశ్నిస్తున్నారు. భక్తులకు పరమాత్మ యొక్క సర్వవ్యాపకత్వాన్ని తెలియజేయడమే దీని వెనుక ఉన్న ఉద్దేశమని వారి అభిప్రాయం. అయితే, ఈ వాదన పండిత లోకంలో ఆమోదం పొందడం లేదు. విగ్రహ స్వరూపం ఏదైనప్పటికీ, కల్యాణ ఘట్టం అనేది రామాయణ ఇతివృత్తం ఆధారంగా జరుగుతుందని, అక్కడ దశరథ తనయుడిగానే రాముడు ఉండాలని వారు గుర్తుచేస్తున్నారు. ఈ తర్క వితర్కాల మధ్య వివాదం ముదిరి, చివరకు న్యాయస్థానం మెట్లు ఎక్కడం గమనార్హం. ఈ వివాదంలో సామాజిక కోణాన్ని కూడా విస్మరించలేం. భద్రాచలం కల్యాణం అనేది కేవలం ఒక ప్రాంతానికి చెందినది కాదు. కోట్లాది మంది తెలుగువారు తమ ఇంట్లో జరుగుతున్న వేడుకగా దీనిని భావిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించే ఈ ఉత్సవంలో, అచారపరమైన లోపాలు దొర్లడం భక్తుల మనోభావాలను గాయపరుస్తోంది. సోషల్ మీడియా వేదికలపై భక్తులు ఈ అంశంపై తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. న్యాయస్థానంలో మార్చి 23న జరగబోయే విచారణపై అందరి దృష్టి నెలకొంది. సంప్రదాయాన్ని యథాతథంగా కొనసాగించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై కోర్టు ఇచ్చే తీర్పు, 27న జరిగే కల్యాణోత్సవంపై ప్రభావం చూపనుంది. పాలనాపరమైన నిర్ణయాలు ధార్మిక ఆచారాల్లో జోక్యం చేసుకోకూడదని, ధర్మాన్ని రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని భక్తులు గుర్తుచేస్తున్నారు.

ప్రవర వివాదం కేవలం ఒక పేరు మార్పు మాత్రమే కాదు; అది మన సంస్కృతి యొక్క ప్రామాణికతను కాపాడుకోవడానికి జరుగుతున్న ఒక గొప్ప మథనం. సనాతన ధర్మంలో ప్రతి ఆచారం వెనుక ఒక శాస్త్రీయ కారణం ఉంటుంది. ఆ కారణాన్ని విస్మరించి, కాలానుగుణంగా లేదా స్వతంత్ర నిర్ణయాలతో మార్పులు చేస్తే, ఆచారాల పవిత్రత దెబ్బతింటుంది. ప్రభుత్వం నియమించిన పండిత కమిటీలు మరియు న్యాయస్థానం ఈ విషయంలో లోతైన అధ్యయనం చేసి, ప్రాచీన గ్రంథాల ఆధారంగా ఒక స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించాల్సిన అవసరం ఉంది. సంప్రదాయాన్ని గౌరవిస్తూనే, శాస్త్రీయతను కాపాడుకోవడం ద్వారానే మన వారసత్వం చిరస్థాయిగా నిలుస్తుంది. ముగింపుగా, భద్రాద్రి రాముని కల్యాణం ఎప్పటిలాగే సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా జరిగి లోకానికి శాంతిని చేకూర్చాలని తెలుగు లోకం కోరుకుంటోంది. 'రామ' నామమే ఒక తారక మంత్రం; ఆ నామానికి మరే ఇతర విశేషణాలు అవసరం లేదు. భక్తుల విశ్వాసాన్ని గౌరవించి, శతాబ్దాల నాటి రామదాసు ఆచారాలను యథాతథంగా కొనసాగించడం ద్వారానే ఆ క్షేత్ర గౌరవం పెరుగుతుంది. న్యాయస్థానం వెలువరించే తీర్పు ధర్మానికి అనుగుణంగా ఉండాలని, భద్రాద్రి కల్యాణ వేదికపై దశరథ తనయుడైన ఆ రామచంద్రుని ప్రవర స్పష్టంగా, సంప్రదాయబద్ధంగా వినిపించాలని ఆశిద్దాం. అప్పుడే ఈ 'ప్రవర మథనం' సుఖాంతమై, భక్తి భావం వెల్లివిరుస్తుంది. రామదాసు కీర్తనలు ప్రతిధ్వనించే ఆ పుణ్యనేలపై, శాస్త్రం గెలవాలి, సంప్రదాయం నిలవాలి.

# బడ్జెట్‌లో బహుజనులకు మోసం?

**దళిత, బీసీ నిధులపై అంకెల గారడీ**
**సమతా సైనిక దళ్ ఆగ్రహం**
**కేటాయింపులు కాదు... ఖర్చు చూపండి:**

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**

రాష్ట్ర బడ్జెట్‌లో దళితులు, బీసీలకు అన్యాయం జరుగుతోందని సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్షల్ దుర్గం నగేష్ తీవ్రంగా విమర్శించారు. భారీ కేటాయింపులు ప్రకటిస్తున్నప్పటికీ, నిధుల విడుదలలో నిర్లక్ష్యం కారణంగా బహుజన వర్గాలు నష్టపోతున్నాయని అన్నారు.

### అంకెలతో మోసం?

బడ్జెట్‌ను అంకెల గారడీగా మార్చి అణగారిన వర్గాలను వంచిస్తున్నారని నగేష్ ఆరోపించారు. బడ్జెట్ అనేది కేవలం లెక్కలు కాదని, అది సమాజంలో న్యాయం, ప్రాధాన్యతలను ప్రతిబింబించాల్సిన పత్రం అని స్పష్టం చేశారు.

### దళిత, బీసీ నిధుల దారిమళ్లింపు ఆరోపణలు

ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లిస్తున్నారని, బీసీల కోసం జ్యోతిబా పూలే సబ్ ప్లాన్ అమలు కాగితాలకే పరిమితమైందని విమర్శించారు. దీని వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయని పేర్కొన్నారు.

### కేటాయింపులు జం ఖర్చు

బీసీల కోసం గత రెండేళ్లలో రూ.21,600 కోట్లు కేటాయించి, కేవలం రూ.5,000 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు ఆరోపించారు కార్పొరేషన్లకు నిధుల విడుదల నిలిచిపోవడంతో స్వయం ఉపాధి అవకాశాలు దెబ్బతిన్నాయని తెలిపారు ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల వినియోగంలో కూడా స్పష్టత లేదన్నారు

### కామారెడ్డి హామీలు ఎక్కడ?

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు కాలేదని నగేష్ మండిపడ్డారు. బీసీలకు ఏటా రూ.20 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పి, ఆచరణలో చూపలేకపోయారని విమర్శించారు.

### సామాజిక న్యాయం ఎక్కడ?

ప్రభుత్వం భారీ ప్రాజెక్టులు, ప్రచార ఖర్చులకు నిధులు వెచ్చిస్తూనే---

బహుజన విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడంలో విఫలమవుతోందని అన్నారు. భూమిలేని బీసీ, దళిత కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందడం లేదని ప్రశ్నించారు.

### స్పష్టమైన డిమాండ్లు

ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను పూర్తిగా వినియోగించాలి
బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించాలి
ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలికార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరు ప్రారంభించాలి
కులవారీ లబ్ధిదారుల డేటా వెల్లడించాలి బడ్జెట్‌లో బహుజనుల వాటా ఉపకారం కాదని, అది హక్కు అని నగేష్ స్పష్టం చేశారు. కేటాయింపులు చేసి విడుదల చేయకపోవడం ప్రజలను మోసం చేయడమేనని పేర్కొన్నారు. అణగారిన



వర్గాలను ఓటు బ్యాంకులుగా ఉపయోగిస్తే, భవిష్యత్తులో తీవ్ర ప్రతిస్పందన తప్పదని హెచ్చరించారు. "బడ్జెట్‌లో అంకెలు పెరగడం కాదు... బహుజనుల జీవన స్థాయి మెరుగుపడాలి" అని నగేష్ స్పష్టం చేశారు. నిధుల కేటాయింపులు మాత్రమే కాకుండా, వాటి పూర్తి స్థాయి అమలే ప్రభుత్వానికి నిజమైన పరీక్ష అని అన్నారు.

# బడ్జెట్లో జర్నలిస్టులకు అన్యాయం

**టీయూడబ్ల్యూజే విమర్శలు**
**సంక్షేమ నిధికి కేటాయింపులేదని ఆగ్రహం**

**అగ్ని ధార న్యూస్ ,(పెద్దపల్లి):**

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక కేటాయింపులు చేయకపోవడం తీవ్ర నిరాశ కలిగించిందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( టి యు డబ్ల్యూ జే-హెచ్-143) నాయకులు విమర్శించారు. ఈ మేరకు ఐజేయూ నేషనల్ కౌన్సిల్ సభ్యులు అంకరి ప్రకాష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తగరపు శంకర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వం మానవతా దృక్పథంతో ముందుకు వస్తుందని ఆశించినప్పటికీ, బడ్జెట్‌లో అలాంటి ప్రతిఫలనం కనిపించలేదని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమ నిధిపై ఎలాంటి ప్రస్తావన లేకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధిపై సందేహాలు కలిగిస్తోందని వ్యాఖ్యానించారు.

ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోలో జర్నలిస్టుల కోసం రూ.100 కోట్ల సంక్షేమ నిధిని కేటాయిస్తామని హామీ ఇచ్చి, ప్రస్తుతం బడ్జెట్‌లో ఆ అంశాన్ని పూర్తిగా విస్మరించడం మోసపూరితమని ఆరోపించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే పాత్రికేయుల పట్ల వివక్షత చూపడం సరైంది కాదన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశంపై కూడా ఎలాంటి ప్రస్తావన లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని పలుమార్లు కోరినా, బడ్జెట్ ప్రసంగంలో ఆ అంశం లేకపోవడం ఆశ్చర్యకరమని తెలిపారు. ఇది జర్నలిస్టులకు పూర్తిగా అన్యాయం చేసిన బడ్జెట్‌గా భావిస్తున్నట్లు వారు అన్నారు. జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ స్పందించకపోవడంపై ప్రశ్నలు లేవనెత్తిన నాయకులు, జర్నలిస్టుల హక్కుల కోసం అల్లం నారాయణ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాట కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



## కార్మికులపై కక్షసాధింపు చర్యలు ఆపాలి



**పెద్దపల్లి కార్మిక అధికారిణిపై మంత్రికి ఫిర్యాదు**

**అగ్ని ధార న్యూస్ ,(పెద్దపల్లి):**

పెద్దపల్లి కార్మిక అధికారిణి హేమలత తీరుపై భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు న్యాయం చేయాల్సిన అధికారిణి వేధింపులకు పాల్పడుతున్నారంటూ దళిత బహుజన లేబర్ అసోసియేషన్ ప్రతినిధులు శనివారం చెన్నూర్ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక వెంకటస్వామికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు బొంకూరి కైలాసం మాట్లాడుతూ, కార్మికులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన ఆర్థిక సహాయాన్ని అధికారులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన బెనిఫిట్ బిల్లులను వరుసగా తిరస్కరిస్తూ, అనవసర కారణాలతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఈ అంశంపై గతంలోనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందన్నారు. అధికారిణి తీరులో ఎలాంటి మార్పు రాలేదని విమర్శించారు. మంథని ప్రాంతంలో విధులు నిర్వహించిన సమయంలో కూడా కార్మికుల తరఫున మాట్లాడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సహా పలు తప్పుడు కేసులు నమోదు చేయించారని ఆరోపించారు. దీంతో కార్మికుల్లో భయాందోళనలు నెలకొన్నాయని చెప్పారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న అధికారిణిని తక్షణమే బదిలీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న ప్రయోజనాలను వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత దార మధు తదితరులు పాల్గొన్నారు.

## టాటా మోటార్స్ కార్ల ధరల పెంపు

ప్రముఖ వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ 2026 ఏప్రిల్ 1 నుండి తన ప్యాసింజర్ వాహనాల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. రూపాయి అమాంతం పతనం, ముడి సరుకుల వ్యయాలు పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పెరిగిన ముడి సరుకుల వ్యయాలను పాక్షికంగా భర్తీ చేసేందుకు ధరలను పెంచినట్లు కంపెనీ వెల్లడించింది. పెట్రోల్ డీజిల్ వాహనాలపై సగటున 0.5 శాతం వరకు ధరలు పెరగనున్నాయి. ఇప్పటికే కమర్షియల్ వాహనాలపై 1.5 శాతం పెంపును ప్రకటించిన టాటా మోటార్స్, ఇప్పుడు కార్ల ధరలను కూడా పెంచడం సామాన్యుడికి భారంగా మారనుంది.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

**జూలపల్లి, పెద్దాపూర్ గ్రామాల వేడుకల్లో పాల్గొన్న మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్**

**అగ్ని ధార న్యూస్ ,(పెద్దపల్లి):**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ జూలపల్లి, పెద్దాపూర్ గ్రామాల్లో ముస్లిం సోదరులతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రత్యేక ఆహ్వానం మేరకు కార్యక్రమాలకు హాజరైన ఆయన ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని పేర్కొన్నారు. ఇది కేవలం ఉపవాసాల నెల మాత్రమే కాకుండా మనస్సును, ఆలోచనలను శుద్ధి చేసుకునే కాలమని చెప్పారు. ఉదయం సూర్యోదయం నుంచి సాయంత్రం సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉండడం ద్వారా సహనం, నియంత్రణ, దయ వంటి విలువలు పెంపొందుతాయని వివరించారు. పేదలకు సహాయం చేయడం ద్వారా సమాజంలో ప్రేమ, సమానత్వం పెరుగుతుందని, రంజాన్ పండుగ క్షమాభిక్ష, కరుణ, శాంతి సందేశాన్ని అందిస్తుందని అన్నారు. ఈ పవిత్ర మాసంలో ప్రతి ఒక్కరూ శాంతి, ప్రేమ, సహనం పాటిస్తూ మంచి మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాటకుల అనిల్, పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్, నాయకులు ఫజలుల్లా, లాల్ మహమ్మద్, ఇమామ్ ఆలీ, షాబొద్దిన్, రఫిక్, ఇలియాస్ అంకూస్, తాజోద్దిన్, అమీనుల్లా, ఖాజామియా, సల్మాన్, అన్వర్, హజారోద్దీన్, అసద్, అబ్బుమియా, ఆసిఫ్, సమీర్, రియాజ్, రహీమ్, హకీం, సల్మాన్ బాబర్, ఇమ్రాన్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే పెద్దాపూర్ ఉప సర్పంచ్ జేకే యాదవ్, ఉయ్యాల వెంకటేశ్ గౌడ్, మద్దెల నరేశ్, గడ్డమీది శ్రీనివాస్, అంకూస్, ఇమ్రాన్, ఇస్మాయిల్, గఫర్, నవీన్ తదితరులు హాజరయ్యారు.

## రంజాన్ సందర్భంగా తోఫా పంపిణీ




**ముస్లిం సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):**

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, వారి సతీమణి మనాలి ఠాకూర్ పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు తోఫాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో ఐక్యత, సౌహార్దత మరింత బలపడాలని ఆకాంక్షించారు. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతిపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సోదరభావంతో మెలగడమే రంజాన్ సందేశం



**బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ దాసరి ఉష.**

**అగ్నిధారన్యూస్**

పెద్దపల్లి సోదరభావంతో మెలగడమే రంజాన్ సందేశమని బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్ పర్సన్ దాసరి ఉష అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని చందపల్లి ఈద్గాను సందర్శించి అక్కడ ప్రత్యేక ప్రార్థనలు ముగించుకున్న ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి, మత సామరస్యానికి గొప్ప నిదర్శనమని పేర్కొన్నారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి, లోక కల్యాణం కోసం ప్రార్థనలు చేయడం అభినందనీయమన్నారు. ఆమె వెంట నాయకులు అలువాల రాజేందర్, ఎండి.మాలిక్, మురుమూరి శేఖర్, గాజుల రమేష్, మేరుగు సాగర్, ఎనగందుల నిరంజన్, ఆముదాల అరుణ, మచ్చ రాహుల్, కల్వల చరణ్, అజీమ్, ఖలీల్, అబ్బు, రజనీకాంత్, పలువురు ముస్లింలు పాల్గొన్నారు.

## గ్రేటర్‌లో కాషాయ జెండా ఎగరవేద్దాం



**ఎమ్మెల్సీ పిలుపు..**
**బీజేపీ కీలక సమావేశంలో ఎన్నికల వ్యూహాలపై చర్చ**

**అగ్ని ధార న్యూస్ ,(సికింద్రాబాద్):**

గ్రేటర్ పరిధిలో బీజేపీ బలాన్ని పెంచి కాషాయ జెండా ఎగరవేద్దామని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పార్టీ కేడర్‌కు పిలుపునిచ్చారు. శనివారం సికింద్రాబాద్‌లోని కాస్లిక్ గార్డెన్‌లో గ్రేటర్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ కీలక సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్యతో పాటు పార్టీ ముఖ్య నాయకులు, గ్రేటర్ పరిధిలోని తొమ్మిది జిల్లాల అధ్యక్షులు, కార్య?లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు. పార్టీ కేడర్‌కు దిశానిర్దేశం చేస్తూ, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తేనే విజయం సాధ్యమని పేర్కొన్నారు. ప్రత్యేకంగా మల్కాజ్గిరి, సైబరాబాద్ కార్పొరేషన్లలో గెలుపు కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమాలోచనలు జరిపారు. ప్రతి స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, గ్రేటర్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.

## రంజాన్ సందర్భంగా ముస్లింలకు సీపీ శుభాకాంక్షలు

**ఈద్గాలో బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన..**
**అధికారులకు ఆదేశాలు**

**అగ్ని ధార న్యూస్,(రామగుండం):**

రంజాన్ పండుగ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో 5 ఇంక్లైన్ వద్ద ఉన్న ఈద్గాను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సీపీ, పోలీస్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ప్రార్థనలు ముగించుకున్న ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి, సహనం, దయ, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సమాజంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఉపవాస దీక్షల ద్వారా సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. రంజాన్ పర్వదినాన్ని శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా బందోబస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా పరస్పరం సహకరించి పండుగను ఆనందంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రంజాన్ సందర్భంగా ముస్లింలకు డీసీపీ శుభాకాంక్షలు

**బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన**
**అధికారులకు సూచనలు**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):**

రంజాన్ పండుగ సందర్భంగా పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ఉన్న 5 ఇంక్లైన్ ఈద్గాను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు ముగించుకున్న ముస్లిం సోదరులను కలసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. డీసీపీ రామ్‌రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి, సహనం, దయ, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సమాజంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఉపవాస దీక్షల ద్వారా సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. రంజాన్ పర్వదినాన్ని శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా బందోబస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా పరస్పరం సహకరించి పండుగను ఆనందంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్, ఎస్సైలు పాల్గొన్నారు.

## ఏకామ్రేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**అగ్నిధార న్యూస్,(రామగుండం):**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జనగామ గ్రామంలో నిర్వహించనున్న శ్రీ కామాక్షిదేవి (శ్రీ మహమ్మాయి దేవి) సమేత ఏకామ్రేశ్వర స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శనివారం రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి మనాలి ఠాకూర్‌ను కూడా కలిసి బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆలయ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

# డీసీసీ అధికార ప్రతినిధిగా రాజేష్ నియామకం

**సమతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం**

**అగ్ని ధార న్యూస్ ,(మంథని):**



పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధికార ప్రతినిధిగా మంథని ప్రాంతానికి చెందిన సీనియర్ నాయకుడు సెగ్గెం రాజేష్ నియమితులయ్యారు. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్‌కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ పట్ల ఆయన చూపుతున్న కట్టుబాటును గుర్తించిన అధిష్ఠానం ఈ బాధ్యతలను అప్పగించిందని పేర్కొన్నారు. రాజేష్ నియామకంతో జిల్లా కాంగ్రెస్‌లో నూతనోత్సాహం నెలకొన్నట్లు నాయకులు తెలిపారు.

**సేవలకు గుర్తింపు:** గతంలో మంథని మాజీ ఎంపీటీసీగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా రాజేష్ సేవలందించారు. ఇటీవల మంథని మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయడం ఆయనకు గుర్తింపుగా మారినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే పార్టీ పెద్దలు ఆయనకు జిల్లా స్థాయి పదవిని అప్పగించినట్లు తెలిపారు.

**ఘనంగా సన్మానం:** రాజేష్ నియామకాన్ని పురస్కరించుకుని శనివారం సమతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంథనిలోని ఆయన స్వగృహంలో డా, దుర్గం నగేష్ అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఫౌండేషన్ ప్రతినిధులు శాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ డా. మార్షల్ దుర్గం నగేష్ మాట్లాడుతూ, రాజేష్ తన పదవికి వన్నె తీసుకురావడంతో పాటు ప్రజల గొంతుకగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించాలని సూచించారు.

కృతజ్ఞతలు తెలిపిన రాజేష్: తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు, డీసీసీ అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌లకు రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేస్తే తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గం ప్రమీల, రామటంకి చిరంజీవి, గొర్లపల్లి సురేష్, కృష్ణ, సైనిక్ సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు న్యాయం చేయని బడ్జెట్

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం.**

**రూ.3 లక్షల కోట్ల బడ్జెట్లో కేవలం 3% మాత్రమే కేటాయింపు అంటూ విమర్శలు**

**అగ్ని ధార న్యూస్ ,(పెద్దపల్లి):**



రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ విమర్శించారు. ఈ మేరకు శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో విడుదల చేసిన ప్రకటనలో ఆయన స్పందించారు. రాష్ట్ర జనాభాలో సుమారు 56 శాతం ఉన్న బీసీల అభివృద్ధికి కేవలం రూ. 12,511 కోట్లు మాత్రమే కేటాయించడం నిరాశ కలిగించిందన్నారు. రూ. 3.24 లక్షల కోట్ల బడ్జెట్లో ఇది కేవలం 3 శాతం మాత్రమేనని పేర్కొన్నారు. బడ్జెట్లో బీసీ సబ్ ప్లాన్ లేకపోవడం, కుల గణన ఆధారంగా ప్రత్యేక కేటాయింపులు లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సూచిస్తోందని విమర్శించారు. మెజారిటీ వర్గమైన బీసీలకు తగిన వాటా ఇవ్వకపోవడం సామాజిక న్యాయానికి విరుద్ధమని ఆయన అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రతీ ఏడాది రూ. 20 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పిన ప్రభుత్వం, గత రెండు సంవత్సరాల్లో కలిపి రూ. 5 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. రాష్ట్రంలో బీసీల సమగ్ర అభివృద్ధి కోసం కనీసం రూ. 30 వేల కోట్లు కేటాయించి బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కార్పొరేషన్లను బలోపేతం చేసి యువతకు సబ్సిడీ రుణాలు, వ్యాపార ప్రోత్సాహకాలు, నైపుణ్యాభివృద్ధి పథకాలు అమలు చేయాలని సూచించారు.

## వెల్జాల్ లో ఘనంగా రంజాన్ ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు



**రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై శ్రీకాంత్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో రంజాన్ ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ను ఈద్గాలో జామే మస్జిద్ ఇమామ్ మౌల్వి ఇంతియాజాఆలం మాట్లాడుతూ క్రమశిక్షణ దానగుణం భక్తికి నిదర్శనం రంజాన్ పండుగ అని చెప్పినారు అనంతరం నమాజ్ ప్రార్థనలు చేయడం జరిగింది ఈ సందర్భంగా తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ వెల్జాల్ ఈద్గా వద్దకు చేరుకొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి సయిద్, ముజీబుర్ రహ్మాన్, మాజీ ఎంపి ఎం . ఏ.అజీజ్ ,ఎం.డి ఆరిఫ్, మౌలానా కరీం షా ఖాద్రి, ఆరిఫ్, అబ్బాస్,అబ్దుల్ ఖయ్యూం, ఎం.డి ఘఫార్, ఎండి మోహిన్, ఎండి సుభాన్, ఎం.ఏ రషీద్,ఖాజా మైనద్దీన్, ఎం.డి మోహిన్, ఎండి సలీం, మన్నాన్, ఎండి యూసుఫ్, హసీఫ్, ఖలీల్, అహ్మద్, రహీం, రవుఫ్, రజాఖ్ అలీ, అబ్దుల్ ఖాదర్, సదక్ అలి, మౌలానా, ఆరిఫ్, వహీద్, జహురద్దీన్, శంషొద్దీన్, గౌస్, అఖిల్, రఫీక్, మహమూద్, నయ్యూమ్, ఇస్మయిల్ , తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ తో ఐక్యత స్నేహ గౌరవం పెరుగుతుంది



**రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండల కేంద్రంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గా దర్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ పాల్గొన్నాను. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన అనంతరం వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆయన మాట్లాడుతూ పర్వదినాలు సమాజంలో ఐక్యత, స్నేహభావాన్ని పెంపొందించే వేదికలనీ పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆధ్యాత్మికతను, పెంపొందిస్తారని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్రంలో శాంతి, సామరస్య వాతావరణం కొనసాగాలని సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ కోరారు. పలువురు మైనార్టీ సోదరులు, వార్డు సభ్యులు వెంకటేష్, శేఖర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రీమియర పెట్రోల్ ధర పెంపు



ప్రీమియం పెట్రోల్ ధరలను పెట్రోలియం సంస్థలు పెంచాయి. పవర్ పెట్రోల్ ధరను లీటర్‌కు రెండు రూపాయిలను పెంచినట్లు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పిసిఎల్) ప్రకటించింది. అలాగే, బిపిసిఎల్ స్పీడ్, ఐఓసిఎల్ ఎక్స్‌పి95 వంటి ప్రీమియం పెట్రోల్ ధరలను ఆయా సంస్థలు పెంచాయి. ప్రాంతాన్ని బట్టి లీటరుకు రూ. 2.09 నుంచి రూ. 2.35 వరకూ ఈ ప్రీమియం పెట్రోల్ ధరను పెంచాయి. శుక్రవారం నుంచే పెరిగిన ధరలు అమల్లోకి వచ్చాయి. సాధారణ పెట్రోల్ ధరల్లో మార్పు లేనట్లు తెలిపింది. అలాగే, ఇండస్ట్రియల్ డీజిల్ ధర లీటర్‌పై రూ. 22 పెరిగింది. సాధారణ డీజిల్ ధరలు యథాతథంగా ఉన్నాయి. ప్రస్తుతం దేశంలో మూడు రకాలుగా పెట్రోల్ లభిస్తోంది. ఒకటి సాధారణ పెట్రోల్, మరొకటి ప్రీమియం. మూడోది హై ఆక్టేన్ ప్రీమియం. మెరుగైన ఇంజిన్ పనితీరు, మైలేజ్ కోసం వాహనాల్లో ప్రీమియం పెట్రోల్‌ను ఉపయోగిస్తారు. ప్రస్తుత ధరల పెంపు హై-ఆక్టేన్, ప్రీమియం పెట్రోల్ వాడే వినియోగదారులను ప్రభావితం చేస్తుంది. అయితే 'ముడిచమురు సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదు. అదనపు నిల్వలు కూడా మార్గమధ్యంలో ఉన్నాయి. అధికారిక అప్‌డేట్లను విశ్వసించండి' అనిహెచ్‌పిసిఎల్ ప్రకటనలో తెలిపింది

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎన్నారై రాఘవేందర్ గౌడ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తొంట పరిషరాములు తండ్రి బచ్చన్న అనారోగ్యంతో బాధపడుతు అయోమయంగా మారడంతో పరుశరాములు స్నేహితుడు వారికి ఒక రూమ్ ఇల్లు కట్టడానికి.ఎన్నారై లో ఉంటున్న పరశురాములు చిన్న నాటి స్నేహితుడు వేముల రాఘవేందర్ గౌడ్ 50వేల రూపాయలను సింగం విజయ్ గౌడ్ ద్వారా పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్, డైరెక్టర్ శివ కళ్యాణ్, గొడుగు బాల్ చందర్,తాళ్ల సురేష్ గౌడ్, వార్డ్ నెంబర్లు బి మాణిక్యరావు, ఎండి యూసుఫ్, గొడుగు తిరుపతయ్య, పేరే కృష్ణయ్య, వర్గాల దేవయ్య, గొడుగు ఆదర్శ్, శివ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు,

## రంజాన్ పండుగ తో ఐక్యత స్నేహాశీ పెరుగుతుంది



**శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలంలోని వెల్జల్ గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ అజీజ్ పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా పడకల్ గ్రామ సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి దంపతులను తన నివాసానికి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి, అనంతరం సర్పంచ్ గా గెలుపొందిన తర్వాత నివాసానికి విచ్చేసిన సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఉపసర్పంచ్ అజీజ్ కుటుంబ సభ్యులు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, బి నర్సింలు, ఎం ఏ. సయిద్. తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

ఆమనగల్ లయన్స్ క్లబ్ పి ఆర్ ఓ పాషా రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆమనగల్ పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి హాజరైన.ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులుడ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా పాషా ఆతిథ్యాన్ని స్వీకరించి,అనంతరం పాషా కి మరియు వారి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ,పవిత్ర రంజాన్ మాసం ఐక్యత, సహనం, దానధర్మాలకు ప్రతీకగా నిలుస్తుందని, అల్లాహ్ కృపతో అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పి ఆర్ ఓ పాషా తో పాటు వారి కుటుంబ సభ్యులుఅలీం,ఆదిల్,అజీమ్,ఖలీం,హాజీజ్,రబ్బానీ,నసీర్ తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి పట్టణానికి చెందిన రిపోర్టర్ సయ్యద్ హాజీ ఆహ్వానం మేరకు రంజాన్ పర్వదినం సందర్భంగా వారి నివాసానికి విచ్చేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా సయ్యద్ హాజీ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొని వారికి వారి కుటుంబ సభ్యులకు ఈద్ ముభారక్ శుభాకాంక్షలు తెలియజేశారు,అలాగే.యువజన కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఆరిఫ్ ని వారి నివాసంలో కలిసి ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు.వీరితో పాటుయువజన కాంగ్రెస్ నాయకులుషేక్ జావేద్ నివారి నివాసంలో కలిసి వారికి వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పర్వదినం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో

స్థానిక నాయకులతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,నరేందర్ గౌడ్,చంద్రశేఖర్,కొండల్ యాదవ్,శ్రీను నాయక్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మండలం లోని మార్చాల గ్రామంలో ఇటీవల మరణించిన దేశం పారిజాతమ్మ , చాంద్ పాషా , తలసాని గిరిధర్ రెడ్డి వివిధ కారణాల మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వారి నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో,గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి, మండలం మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు భగత్ సింగ్ , గోపాల్ , గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పుల్ల రెడ్డి, మాజీ సర్పంచ్ దేశం సునీత వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కడల సంతోష మల్లేష్, మాజీ ఉప సర్పంచ్ మదన్ మోహన్ రావు, వార్డు సభ్యులు వట్టేపు కిషోర్, డొక్కారజిత మల్లేష్, కంకల అలివేల జంగమయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు , భాస్కర్ రెడ్డి,పాపయ్య ,వట్టేపు శ్రీను , టైలర్ సిద్ధూ, కంకల శివ తదితరులు పాల్గొన్నారు

## మత సామరస్యానికి అతీతంగా రంజాన్ వేడుకలు జరుపుకోవాలి



**శుభాకాంక్షలు తెలిపిన టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహమ్మద్ నిజాముద్దీన్ నివాసంలో ఏర్పాటు చేసిన రంజాన్ పర్వదినం సందర్భంగా విందు కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సీఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసిన ఆతిథ్యాన్ని స్వీకరించి,వారికి వారి కుటుంబ సభ్యులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అల్లాహ్ దీవెనలతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మతసామరస్యాలకు అతీతంగా రంజాన్ వేడుకలు జరుపుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో. స్థానిక నాయకులతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ముద్విన్ గ్రామంలో ఈద్ ఉల్-ఫిత్ర్ రంజాన్ పర్వదిన వేడుకలు

**ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కడ్తల్ మండలం,ముద్విన్ గ్రామంలో పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా జరుపుకునే ఈద్-ఉల్-ఫిత్ర్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

ఈ సందర్భంగా.గ్రామంలోని మసీదును సందర్శించి ముస్లిం సోదరులతో కలసి ప్రార్థనల్లో పాల్గొని,అనంతరం ముస్లిం సోదరులను ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు,అలాగే మస్జిద్ అధ్యక్షులు ఎం.డీ మొహినొద్దీన్ నివాసంలో ఏర్పాటు చేసిన ఆతిథ్యాన్ని స్వీకరించి, వారికి వారి కుటుంబ సభ్యులకు ఈద్ ముభారక్ శుభాకాంక్షలు తెలియజేశారు.

**ఈ సందర్భంగా మాట్లాడుతూ.**

రంజాన్ మాసం ఆత్మశుద్ధి,నియమ నిష్టలు,సహనం మరియు దానధర్మాల ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుందని,ఈద్ పర్వదినం సోదరభావం,శాంతి,ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ,ఈ పవిత్ర పర్వదినం ప్రతి ఇంటిలో



ఆనందం,ఆరోగ్యం,ఐశ్వర్యం నింపాలని కోరుకుంటున్నానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో. ఎం.డి.మొహిన్,ఎం.డి. అన్వర్,ఎం.డి.దస్తగీర్,ఎం.డి.జహంగీర్,ఎం.డి. షఫీ,ఎం.డి. బాబా,ఎం.డి.సయీద్,ఎస్.డి. సయీద్ లతో పాటు

పార్టీ గ్రామ అద్యక్షుడు సురేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు, కంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి నక్కపోతు నరసింహ,ఉపసర్పంచ్ నరసింహ,యువజన నాయకులు మల్లేష్,కృష్ణ, యాదయ్య, పరమేష్, కార్తీక్, చరణ్, జశ్వంత్,జగన్,గంటి సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన గోలి శ్రీనివాస్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్ మున్సిపాలిటీ లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మైనార్టీ నాయకులు ఖలీల్ నివాసంలో వారి కుటుంబ సభ్యులను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,రంజాన్ పర్వదినం శాంతి,సహనం, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు.ఈ పవిత్రమైన రోజులు మనలో మనుష్యత్వాన్ని పెంపొందించడానికి,పరస్పర గౌరవాన్ని పెంచడానికి ఎంతో దోహదపడతాయని అన్నారు.ఉపవాస దీక్షల ద్వారా మనస్సును పవిత్రం చేసుకుంటూ,పేదలకు సహాయం చేయడం ఈ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశమని వివరించారు. అలాగే అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సఖ్యతతో జీవించాలని,సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు.రంజాన్ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం,ఐశ్వర్యం తీసుకురావాలని ఆకాంక్షిస్తూ మరోసారి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి,సుభాష్,సతీష్,కిరణ్,శివ,వినయ్,శివ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ముస్లిం సోదరులు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## డొల్ల బడ్జెట్ ...గోల్ మాల్ బడ్జెట్

**అంకెల గారడితో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం.**

**3లక్షల కోట్ల అప్పుచేసి మూడు అంటే మూడు పథకాలు పూర్తిచేయలేని దుస్థితి రేవంత్ రెడ్డిది.**

**తెలంగాణను తిరోగమనంలోకి నెట్టే బడ్జెట్ : సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి**

**వనపర్తి :** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన స్వగృహంలో పత్రికా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసిందని,రాష్ట్రాన్ని తిరోగమన దిశలో నెట్టే విధంగా ఈ బడ్జెట్ ఉందని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారంటీలు 11డిక్లరేషన్లు అన్ని మోసమేనని భారతదేశ చరిత్రలో ప్రజలను ఇంత దగాపూరితంగా మోసం చేసే బడ్జెట్ నేను చూడలేదని దుయ్యబట్టారు. ఎన్నికల డిక్లరేషన్లో కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క వాగ్దానం నిలుపుకోకుండా మహిళలను, వృద్ధులను, దివ్యాంగులను,విద్యార్థినులను,రైతులను,కార్మికులను,ఉపాధి కూలీలను, హరిజన, గిరిజన,బడుగు బలహీన,మైనార్టీ వర్గాలను మోసం చేసి చరిత్రలోకి ఎక్కిందని గౌరవ నిరంజన్ రెడ్డి ఆరోపించారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్,గంధం.పరంజ్యోతి,గోపాల్ పేట మండల అధ్యక్షులు బాలరాజు, పెబ్బేరు మండలం అధ్యక్షులు వనం.రాములు,కర్రెస్వామి,నాయకులు ధర్మా నాయక్, దేవర్ల. నరసింహ,నాగన్న యాదవ్,నారాయణ నాయక్, జోహెబ్ హుస్సేన్, మహేశ్వర్ రెడ్డి,చిట్యాల.రాము,వడ్డే. రమేష్ మంద.రాము,శంకర్ తదితరులు ఉన్నారు.

## రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు

**ఏర్పాట్లను పర్యవేక్షించిన సీపీ సజ్జనార్**

**హైదరాబాద్:** ఈద్ ఉల్ ఫితర్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం హైదరాబాద్ మీరాలం ఈద్గా వద్ద ముస్లింలు భారీ సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, అక్కడి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ప్రార్థనల అనంతరం ఆయన చిన్నారులకు చాక్లెట్లు పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులందరూ సుఖసంతోషాలతో, ప్రశాంతంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రంజాన్ మాసమంతా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగియడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. భక్తుల షాపింగ్ అవసరాలకు, ప్రార్థనలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేశామని, అందరి సహకారంతో వేడుకలు విజయవంతంగా సాగాయని వివరించారు. పండుగ ఏర్పాట్లలో సహకరించిన మత పెద్దలకు, ఇతర ప్రభుత్వ విభాగాలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తఫ్సీర్ ఇక్బాల్, (అడిషనల్ సిపి – సౌత్ రేంజ్), .డి.జోయల్ డెవిస్ జాయింట్ సిపి ట్రాఫిక్, ఎన్. స్వేతా, (జాయింట్ సిపి – నార్త్ రేంజ్), .ఆర్.వెంకటేశ్వర్లు డిసిపి సిఎఆర్ హెడ్ క్వార్టర్స్, ఎస్. శ్రీనివాస్, (డిసిపి – రాజేంద్ర నగర్ జోన్), అవినాశ్ కుమార్ డిసిపి ట్రాఫిక్ తదితర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## చదువుకోమని తల్లి మందలింపు

## ఆత్మహత్యకు పాల్పడిన బాలుడు

**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పూసల తండాలో పాఠశాలకు వెళ్లకుండా ఇంట్లోనే ఉంటున్న రామదాసు, స్వప్న దంపతుల కుమారుడు పవన్(10), ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పాఠశాలకు వెళ్లి చదువుకోమని తల్లి మందలించడంతో, ఈ నెల 11వ తేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. రోజులుగా చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు.

## ఆపేసిన అభివృద్ధి పనులు ప్రారంభించాలి

**సిద్ధిపేట :** బీఆర్ఎస్ ప్రభుత్వంలో సిద్దిపేట నియోజకవర్గానికి మంజూరు చేసిన రూ. 1,070 కోట్ల అభివృద్ధి పనులను రేవంత్ రెడ్డి వచ్చాక రద్దు చేశాడని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. మీ సిద్దిపేట వెటర్నరీ కాలేజీను కొండగల్ ఎత్తుకపోయినా, మీ అభివృద్ధి పనులను ఆపేసిన అని చెప్పేందుకు సిద్దిపేటకు వస్తున్నావా రేవంత్ రెడ్డి? రద్దు చేసిన రూ. 1,070 కోట్ల పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు.

## మూసి తీరంలో అక్రమ సమోసాల దందా

**హైదరాబాద్ :** హైదరాబాద్‌వాసులు ఇష్టమైన చిరుతిండి సమోసా వెనుక దాగి ఉన్న భయంకరమైన నిజం వెలుగులోకి వచ్చింది. పైన కరకరలాడుతూ, లోపల రుచిగా అనిపించే సమోసాలు వాస్తవానికి కుళ్లిపోయిన పదార్థాలతో తయారవుతున్నాయే షాకింగ్ నిజాన్ని కుల్సుంపురా పోలీసులు బయటపెట్టారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ అపరిశుభ్ర వాతావరణంలో కల్తీ పదార్థాలతో సమోసాలు తయారు చేస్తున్న వారిని పోలీసులు పట్టుకున్నారు. కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్ రాములు, ఎస్సై నర్సింహ తన టీంతో కలిసి జియాగూడ బైపాస్ రోడ్డులోని మూసీ తీరంలో ఉన్న ఒక షెడ్డుపై ఆకస్మిక దాడి చేశారు. గోల్కొండకు చెందిన అబ్దుల్ రషీద్ (73)అనే వ్యక్తి ఈ కేంద్రాన్ని నిర్వహిస్తు న్నాడు. గత కొంత కాలంగా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా, ఫుడ్ సేఫ్టీ నిబంధనలను తుంగలో తొక్కి ఇక్కడ సమోసాలు తయారీ సాగుతోంది. కేవలం లాభార్జనే ధ్యేయంగా పెట్టుకున్న నిర్వాహకుడు ఐదారుగురు కార్మికులతో కలిసి ఈ అక్రమ కేంద్రాన్ని నడుపుతున్నాడు. పోలీసుల తనిఖీల్లో వెలుగు చూసిన దృశ్యాలు అధికారులనే విస్మయానికి గురి చేశాయి. ఈ కేంద్రంలో వినియోగిస్తున్న పదార్థాలన్నీ అత్యంత నాసిరకమైనవి, అనారోగ్యకరమైనవి. సమోసాలు నింపే మిశ్రమం కోసం కుళ్లిపోయిన కోడిగుడ్లను వినియోగిస్తున్నారు. కాలం చెల్లిన, పదే పదే మరిగించిన కల్తీ వంట నూనెలను ఇక్కడ వాడుతున్నారు.

## పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన కడార్ల శ్రీనివాస్



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి**

శనివారం పెద్దపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడార్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో

పెద్దపల్లిలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లన్నని,31వ వార్డు కౌన్సిలర్ మంథని నర్సింగ్ ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది..... ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కమ్మగోని చౌదరి గౌడ్,పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుమ్మడి ప్రసాద్,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల ప్రవీణ్,యూత్ కాంగ్రెస్ నాయకులు తమ్మడబోయిన రాజ్ కుమార్ యాదవ్, పెద్దపల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిటవేన వినోద్ యాదవ్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు అరగొండ రాజ్ కుమార్ నేత,చీకురాయి సర్పంచ్ ఓదెల శ్రీనివాస్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిరిసిల్ల శంకర్,పొగాకుల సదయ్య,కనుకుంట్ల సదానందం,సంతోష్ లు పాల్గొన్నారు.

## గొంగడి ధర్నాకు తరలిరండి




**ఈనెల 23న కలెక్టరేట్ ముందు గొంగడి ధర్నా**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, మార్చి 21:(కమాన్ రోడ్ ప్రెస్ క్లబ్ న్యూస్)**

పెద్దపల్లి జిల్లాలోని గొర్రెల కాపరుల హక్కులు, ఆత్మగౌరవం మార్కెట్ స్థలాల రక్షణ కోసం ఈ నెల 23న జిల్లా కలెక్టరేట్ ముందు భారీ గొంగడి ధర్నా నిర్వహించనున్నట్లు గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం ప్రకటించింది.శనివారం పెద్దపల్లి శాంతినగర్‌లోని సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్,జిల్లా అధ్యక్షులు సలేంద్ర రాములు యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నరసయ్య యాదవ్ మాట్లాడుతూ తమ జీవనోపాధిని,మార్కెట్ స్థలాలను కాపాడుకోవడానికి ఇది ఒక చారిత్రాత్మక పోరాటమని,హక్కుల కోసం నిశ్శబ్దంగా ఉంటే భవిష్యత్తు అంధకారమవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మన హక్కులను కాపాడటానికి ఎవరూ రారని,మనకోసం మనమే పోరాడాలని పిలుపునిచ్చారు. మార్చి 23న ఉదయం 10:30 గంటలకు పెద్దపల్లి కలెక్టరేట్ ముందు నిర్వహించనున్న గొంగడి ధర్నా కు జిల్లాలోని ప్రతి గ్రామం నుండి యాదవులు,కురుమలు, గొర్రెల కాపరులు వందలాదిగా తరలిరావాలని కోరారు.ముఖ్యంగా ప్రతి ఒక్కరూ తమ సాంప్రదాయ గొంగడి ధరించి వచ్చి తమ ఐక్యతను,శక్తిని ప్రభుత్వానికి చాటి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.ఇది కేవలం నిరసన మాత్రమే కాదని,రాబోయే తరాల భవిష్యత్తు కోసం చేసే ఉద్యమమని వారు పేర్కొన్నారు.అనంతరం గొంగడి ధర్నా ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నర్ల అంజయ్య యాదవ్,మండలాధ్యక్షుడు దాడి చంద్రమౌళి యాదవ్,జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

## భారంగా మారనున్న చికెన్

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ప్రియులకు ఆదివారం భోజనం భారంగా మారబోతోంది. నిన్నటి వరకు సాదాసీదాగా ఉన్న కోడి మాంసం ధరలు ఒక్కసారిగా ఆకాశాన్ని తాకాయి. కేవలం ఒక్క రోజులోనే భారీగా ధరలు పెరగడంతో వినియోగదా రులు బెంబేలెత్తుతున్నారు. ముఖ్యంగా ఏపీలో నిన్నటి కంటే ఈరోజు ఏకంగా రూ. 70 అదనంగా పెరగడం గమనార్హం.విజయవాడలో స్కిన్ లెస్ చికెన్ కిలో ధర రూ. 380 నుండి రూ. 400 వరకు పలుకుతోంది. హైదరాబాద్ లో కిలో చికెన్ రూ. 340 నుండి రూ. 350 మధ్య విక్రయిస్తున్నారు. అసలు దీని ధర అడిగితేనే గుండె జారిపోయేలా ఉంది. కిలో నాటుకోడి ఏకంగా రూ. 800 పలుకుతోంది. అంటే దాదాపు మటన్ ధరతో పోటీ పడుతోంది.వ్యాపారులు మరియు పౌల్ట్రీ రైతుల విశ్లేషణ ప్రకారం ఈ పెరుగుదల వెనుక ఐదు కీలక కారణాలు ఉన్నాయి.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ రమేష్ నాయక్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండలం లోని పల్గు తండా గ్రామ పంచాయతీకి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మూడవత్ హన్మంతు రోడ్డు ప్రమాదంలో గాయపడడం జరిగింది మెరుగైన వైద్యం కోసశీ హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స కోసం సర్పంచ్ రమేష్ నాయక్ తన సొంత డబ్బు 8,000 వేల రూపాయలు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఆపద లో ఉన్న ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండి తోసిన సహాయం చేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు.ఉందంటే నిమిషంలో మీ వద్దకు చేరుకుంటాను అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు వెంకటయ్య, భీమా, శాంతి, అంజ్య మరియు గ్రామ పెద్దలు గోపాల్, బక్క, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు.



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్**

కమాన్ పూర్ మండలంలో ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు శనివారం ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. శుక్రవారం సాయంత్రం నెలపొడుపు కనిపించడంతో రంజాన్ ఉపవాసాలు విరమించుకున్నారు. శనివారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఈద్గా వద్ద కు నూతన వస్త్రాలు ధరించి కమాన్ పూర్, జూలపల్లి, గుండారం, పీరా పల్లి గ్రామాల ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజును ఈదుగా వద్ద చేశారు. రంజాన్ విశిష్టత గురించి మత గురువులు షోయబ్ ఆలం ఫెరోజ్ ఆలం వివరించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం చిన్నా పెద్ద తాల్లతమ్యం లేకుండా పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.అలాగే తమ తమ ఇండ్లలో తీపి వంటకాలు చేసి ఆప్తులకు మిత్రులకు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో రఫీక్ అహ్మద్ ఖాన్,ఖాలీక్ , వహాబ్,షౌకత్ ఖాన్, మెహరాజ్ ఖాన్, లల్లు, ఉప సర్పంచ్ రఫీ సోహెల్, ముకీద్ సెట్, ఇజాద్ ఖాన్, మథిన్ ఖాన్, జలీల్, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి ఉగాది పురస్కారాలను అందుకున్న పద్మశాలి సంఘం నేతలు

**అగ్నిధార న్యూస్ కమన్పూర్**




కమాన్ పూర్ : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు, రొంపికుంట మాజీ సర్పంచ్ కుందారపు బాపు, సిద్దిపల్లె మాజీ సర్పంచ్, పద్మశాలి మంథని నియోజక వర్గ నాయకులు తాటికొండ శంకర్, పద్మశాలి సంఘం మండల నాయకులు బత్తుల సమ్మయ్య, మెరుగు వెంకటేష్ పద్మశాలి ఉగాది పురస్కారాలను అందుకున్నారు. శనివారం హైదరాబాద్ లో పద్మశాలి చేనేత రాష్ట్ర ఐక్యవేదిక, పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాల్లో సినీ నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా వారు ఈ పురస్కారాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా చేనేత పద్మశాలి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్, తెలంగాణ పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు వాళ్ళకటి రాజకుమార్, డీస్పీ చిలుకూరు వెంకటేశ్వర్లు, ఆర్గనైజర్లు టిపళ్ళల్లి రమేశ్, మార్తా రమేష్ తో పాటు అధిక సంఖ్యలో పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వరుస ఫ్లాప్స్ తర్వాత స్పీడ్ పెంచిన నితిన్... మూడు కొత్త ప్రాజెక్టులతో సక్సెస్ ట్రాక్‌పైకి

టాలీవుడ్ హీరో నితిన్ ప్రస్తుతం తన కెరీర్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకప్పుడు వరుస విజయాలతో మంచి ఫామ్‌లో ఉన్న ఆయన, గత కొన్నేళ్లుగా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయారు. 'చెక్', 'రంగ్ దే', 'మ్యాస్ట్రో', 'మాచర్ల నియోజకవర్గం', 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' వంటి చిత్రాలు ప్రేక్షకులను నిరాశపరచగా, గతేడాది విడుదలైన 'తమ్ముడు', 'రాబిన్‌హుడ్' సినిమాలు కూడా డిజాస్టర్లుగా మారి ఆయన మార్కెట్‌పై ప్రభావం చూపాయి. ఈ పరిస్థితుల్లో రూట్ మార్చిన నితిన్, కథల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటూ సక్సెస్ ట్రాక్‌లోకి తిరిగి రావడానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన టాలెంటెడ్ డైరెక్టర్ విఐ ఆనంద్ దర్శకత్వంలో ఒక భారీ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో నటిస్తున్నారు. విభిన్న కాన్సెప్ట్‌లతో సినిమాలు తెరకెక్కించే ఆనంద్, నితిన్ కోసం ఒక కొత్త తరహా కథను సిద్ధం చేయడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి ఆసక్తి నెలకొంది. ఇంతలోనే నితిన్ మరో రెండు క్రేజీ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. అందులో ఒకటి 'ఆయ్' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న దర్శకుడు అంజి చెప్పిన కథ. ఈ చిత్రాన్ని నితిన్ తన సొంత నిర్మాణ సంస్థ శ్రేష్ట్ మూవీస్ బ్యానర్‌పై నిర్మించనున్నారు. జూలై నుంచి షూటింగ్ ప్రారంభించి, వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇదే కాకుండా, మరో ప్రముఖ నిర్మాణ సంస్థలో ఒక కొత్త దర్శకుడితో సినిమా చేయడానికి కూడా నితిన్ సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే నెలలో వెలువడే అవకాశం ఉంది. నితిన్ 2002లో తేజ దర్శకత్వంలో వచ్చిన 'జయం' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చారు. తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకున్ననితిన్ ఆ తర్వాత 'దిల్', 'సై' సినిమాలతో యూత్‌కు దగ్గరయ్యారు. అయితే మధ్యలో వరుస ఫ్లాప్స్‌తో సతమతమవుతున్న సమయంలో 2012లో వచ్చిన 'ఇష్క్' ఆయన కెరీర్‌కు మళ్లీ ఊపిరి పోసింది. అదే ఊపులో 'గుండె జారి గల్లంతయ్యిందే', 'హార్ట్ ఎటాక్', 'అ ఆ', 'భీష్మ' వంటి విజయాలతో బాక్సాఫీస్ వద్ద తన స్థాయిని నిరూపించారు. ముఖ్యంగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో వచ్చిన 'అ ఆ' నితిన్ కెరీర్‌లో మైలురాయిగా నిలిచింది. అలాగే 'భీష్మ' కూడా ఆయనకు పెద్ద హిట్‌గా నిలిచింది. అయితే ఆ తర్వాత వచ్చిన చిత్రాలు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో, ఈసారి కథల ఎంపికలో నితిన్ మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు.





## ఇది సినిమా కాదు.. ప్రేక్షకుల సహనానికి పరీక్ష.. 'ధురంధర్ 2'పై నటి రమ్య విమర్శలు!

బాలీవుడ్ స్టార్ దర్శకుడు ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణవీర్ సింగ్ హీరోగా వచ్చిన 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధిస్తున్నప్పటికీ మరోవైపు విమర్శలను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా అధికార పార్టీ బీజేపీ ప్రచార చిత్రమని ఇప్పటికే పలువురు ప్రముఖులతో పాటు నటులు ప్రకాశ్ రాజ్, మలయాళ దర్శకుడు దేవదత్ షాజీ తదితరులు ఈ సినిమా ఉద్దేశిస్తూ పరోక్షంగా కామెంట్లు చేశారు. అయితే తాజాగా కన్నడ నటి, మాజీ ఎంపీ రమ్య కూడా స్పందిస్తూ.. ఈ సినిమాపై విమర్శలు గుప్పించారు. రమ్య ఎక్స్ వేదికగా ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. ఇప్పుడే 'ధురంధర్ 2' చూశాను.. బాబోయ్.. ఎంతో కంటెంట్ ఉన్న ఒక కథను ప్రేక్షకుల సహనానికి పరీక్షగా ఎలా మార్చాలో ఈ సినిమా ద్వారా నేర్చుకోవచ్చు. ఈ సినిమా చూస్తుంటే అసలు ముగింపు లేని ఒక బోరింగ్ సబ్జెక్ట్ చదువుతున్నట్లు ఉంది. ఒకానొక దశలో మన మెదడు పనిచేయడం ఆగిపోయి, స్క్రీన్ మీద జరుగుతున్న ఘోరాన్ని చూసి విరక్తితో నవ్వొస్తుంది. మీకు నిజంగా ఈ సినిమా చూడాలని ఉంటే, దయచేసి థియేటర్‌కు వెళ్లి మీ సమయాన్ని, డబ్బును వృధా చేసుకోవద్దు. ఇది కేవలం ఓటీటీలో చూస్తూ, మధ్యలో ఫోన్ స్క్రోల్ చేస్తూ, అసలు నా జీవితం ఎటు వెళ్తోంది? అని ప్రశ్నించుకోవడానికి పనికొచ్చే సినిమా మాత్రమే. దర్శకత్వం, డైలాగులు, ఎడిటింగ్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్, యాక్టింగ్.. ఇలా అన్నీ కూడా చాలా నాసిరకంగా ఉన్నాయి. మార్చి 19న రిలీజ్ డేట్ ఉందని వీరికి ఎవరూ చెప్పలేదా? లేక అంతా చెత్తగా ఉందని తెలిసినా "పర్లేదులే.. పంపించేయండి" అని రిలీజ్ చేసేశారా? అనిపిస్తుంది. 'ధురంధర్' మొదటి భాగం చూస్తున్నప్పుడు థియేటర్లో ఈలలు, చప్పట్లు, ఒక రకమైన ఎనర్జీ ఉండేవి. కానీ సెకండ్ పార్ట్‌లో ప్రేక్షకులు అస్సలు కనెక్ట్ అవ్వలేదు. థియేటర్ అంతా ఒక రకమైన నిరాశ స్పష్టంగా కనిపిస్తోంది. ఇక రణవీర్ సింగ్ ఈ సినిమాను తన భుజాలపై మోశారు అని అంటున్న వారికి నాదొక ప్రశ్న.. ఆయన అసలు ఏం మోశాడు? నాకు అక్కడ కేవలం ఆయన జుట్టు మాత్రమే కనిపించింది. మొదటి భాగంలో ఆ జుట్టుకు ఒక పర్సనాలిటీ, ఒక క్యారెక్టర్ ఉండేది. కానీ ఇందులో అది ప్రతి సీన్‌ను అడ్డుకుంటూ పిచ్చిగా ఉంది. బహుశా ఆ జుట్టుకు 'బెస్ట్ సపోర్టింగ్ రోల్' నామినేషన్ ఇవ్వాలేమో. సినిమాలో హింస గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ఇది సినిమా లాగా లేదు..




## ఆకట్టుకుంటున్న బ్యాండ్ మేళం ట్రైలర్

కోర్టు చిత్రంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న రోషన్, శ్రీదేవి తాజాగా బ్యాండ్ మేళం అనే చిత్రంలో జంటగా నటించారు. ఈ సినిమాను మార్చ్ 26న విడుదల చేయనున్నారు.దాంతో ఈరోజు ఉదయం చిరంజీవి గారి చేతుల మీదుగా ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇది ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటుంది. ఈ ట్రైలర్‌లో గ్రామీణ నేపథ్యంలో సాగే కథను వినోదాత్మక సన్నివేశాలతో ఆసక్తికరంగా చూపించారు. రోషన్ తన నటనతో మెప్పించగా, శ్రీదేవి నటన, అందంతో ఆకట్టుకుంది. ట్రైలర్‌లో కామెడీ, ఎమోషన్, ప్రేమ అంశాలు సమానంగా కనిపించాయి. ఈ చిత్రానికి సతీష్ జవ్వాజి దర్శకత్వం వహించగా, ప్రముఖ కథ రచయిత కోన వెంకట్ నిర్మించారు. ఈ ట్రైలర్‌ను ప్రజెంట్ చేసిన విధానం, ఇందులో వచ్చిన నేపథ్య సంగీతం అన్నీ కలగలిపి ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలను రేకెత్తిస్తున్నాయి. మరి కోర్టు మూవీతో మంచి సక్సెస్ అందుకున్న ఈ జంట 'బ్యాండ్ మేళం'తో కూడా అదే ఇంపాక్ట్‌ను చూపిస్తుందేమో చూడాలి. ఈ చిత్రాన్ని మొదట మార్చ్ 13న విడుదల చేయాలని అనుకున్నారు. అందుకు అనుగుణంగా పెద్ద ఎత్తున ప్రచారాలను కూడా నిర్వహించారు. కానీ సడన్గా పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కిన ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాన్ని మార్చ్ 19న విడుదల చేయనున్నట్లు ప్రకటించడంతో ఈ మూవీ బృందం వెనక్కు తగ్గి సినిమా విడుదలను పోస్ట్ పోన్ చేసుకుంది. అలా దాదాపు ఈ సినిమా మొదట అనుకున్న దానికంటే రెండు వారాలు ఆలస్యంగా విడుదల అవుతుంది. దానితో ఈ మూవీ బృందం వారు ఈ రెండు వారాల్లో కూడా ప్రమోషన్లను గట్టిగానే నిర్వహించారు. అది కూడా ఈ సినిమాకు కాస్త ప్లస్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## త్వరలో పెళ్లి? మొహమాటమే లేదన్న హీరో

ఇప్పటివరకు తేజ సజ్జాను హీరోగానే చూశాం.. కానీ త్వరలో అతడిని ఓ హోస్ట్‌గానూ చూడబోతున్నాం. బాలీవుడ్‌లో వచ్చిన ద ట్రైటర్ షో త్వరలోనే తెలుగులోనూ రానుంది. సెలబ్రిటీలు పాల్గొనే ఈ షోకి తేజ సజ్జా వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నాడు. ఈ విషయాన్ని అమెజాన్ ప్రైమ్ అధికారికంగా వెల్లడించింది.

**మొహమాటం లేదు**

ఇదిలా ఉంటే తాజాగా ఓ ఈవెంట్‌లో తేజ సజ్జా పెళ్లి వార్తలపై స్పందించాడు. త్వరలోనే నా పెళ్లి జరుగుతుందని ప్రచారం చేస్తున్నారు. అందులో నిజం లేదు. ఏదైనా ఉంటే నేనే చెప్తాను. ఒకవేళ పెళ్లి చేసుకుంటే నిర్మొహమాటంగా సిల్వర్ జ్యువెలరీ వేసుకుని మరీ ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తాను. ఇకపోతే ఇక్కడ స్వయంవరం జరగడంలేదు, కాబట్టి నా పెళ్లి గురించి చర్చ వద్దు అని చెప్పాడు.

**టాలీవుడ్‌లో పెళ్లి సందడి**

కాగా ఈ ఏడాది ప్రారంభంలోనే పలువురు సెలబ్రిటీలు పెళ్లిపీటలెక్కారు. విజయ్ దేవరకొండ- రష్మిక మందన్నా ఫిబ్రవరి 26న వివాహం చేసుకున్నారు. అల్లు అర్జున్ సోదరుడు, హీరో శిరీష్ మార్చి 6న పెళ్లి చేసుకున్నాడు. కొంతంకాలంగా ప్రేమలో ఉన్న నయనికా రెడ్డి మెడలో మూడు ముళ్లు వేశాడు. తాజాగా బిగ్‌బాస్ బ్యూటీ పునర్నవి భూపాలం కూడా వైవాహిక బంధంలో అడుగుపెట్టింది. అటు బెల్లంకొండ శ్రీనివాస్ కూడా ఇటీవలే తనకు కాబోయే భార్యను పరిచయం చేశాడు.



## ఓటీటీలో చూడకపోతే చాలా మిస్ అయినట్టే



కొంతమంది స్టార్ హీరోలు నటించిన సినిమాలతో పోలిస్తే పెద్దగా అంచనాలు లేని చిన్న సినిమాలు ఈ మధ్యకాలంలో ఓటీటీలో పెద్ద స్థాయిలో ఇంపాక్ట్ చూపిస్తున్నాయి.ఓ లేడీ ఓరియంటెడ్ చిత్రం ప్రస్తుతం డిజిటల్ ప్లాట్ ఫామ్ లో అద్భుతమైన రికార్డులను సొంతం చేసుకుంటుంది. ఇంతకు ఆ సినిమా ఏది అనుకుంటున్నారా? ఆ చిత్రం పేరు మేడ్ ఇన్ కొరియా. ఇందులో 'ఓజీ' బ్యూటీ ప్రియాంక అరుల్ మోహన్ ప్రధాన పాత్రలో నటించింది. ఈ ముద్దుగుమ్మ నటించిన మొదటి లేడీ ఓరియంటెడ్ చిత్రం ఇదే కావడం విశేషం. ఇందులోని ఈమె నటనకు మంచి ప్రశంసలు దక్కుతున్నాయి. ఈ సినిమా థియేటర్లలో కాకుండా నేరుగా నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ తమిళ చిత్రం 2026 మార్చి 12 నుంచి 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతోంది. చిన్నప్పటి నుండి కొరియా వెళ్లాలని ఎంతో ఆశ ఉన్న అమ్మాయి ఒక అబ్బాయితో ప్రేమలో పడుతుంది. కొరియా వెళ్ళాక అతడు మోసం చేశాడని తెలుసుకొని బాధపడి, ఆ తర్వాత తనకు నచ్చిన దేశంలో ఎలా జీవితాన్ని ముందుకు సాగించింది అనే పాయింట్ తో ఈ చిత్రం ముందుకు సాగుతుంది. చాలా సింపుల్ స్టోరీ లైన్ అయినా కూడా ఈ చిత్రాన్ని దర్శకుడు కార్తీక్ అద్భుతంగా డీల్ చేశాడు. చాలామంది దీనిపై మంచి ఫీల్ గుడ్ చిత్రమని ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ చిత్రానికి జనాల నుండి మంచి రెస్పాన్స్ వస్తుండడంతో 'నెట్‌ఫ్లిక్స్'లో ఈ మూవీ ఇండియాలో నెంబర్ 1 స్థానంలో ట్రెండ్ అవుతుంది. ఈ మధ్యకాలంలో భారీ క్రేజ్ ఉన్న సినిమాల ఓటీటీ ఎంట్రీ లేకపోవడంతో మరికొంత కాలం పాటు ఈ సినిమా ఇంపాక్ట్ ఇలాగే కొనసాగుతుందని చాలామంది అభిప్రాయపడుతున్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com